


KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 343 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 17 - మే - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## ప్రధాని మోదీ సంకల్పం,ఆర్మీ పవర్?కు

# ‘ఆపరేషన్ సిందూర్ ప్రతిబింబం

- ప్రధాని మోదీ దృఢ సంకల్పం, ఆర్మీ పవర్?, నిఘా సమాచారం
- ఆపరేషన్? సిందూర్‌కు ప్రతిబింబమన్న కేంద్ర హోం మంత్రి అమిత్? షా
- ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా బారత్- పాక్?,
- “ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూ సిబ్బంది పర్వత శిఖరంపై తిరంగ జెండాను ఎగురవేశారు.




ఢిల్లి: ప్రధాని నరేంద్ర మోదీ దృఢ సంకల్పం, వివిధ సంస్థల ద్వారా సేకరించిన కచ్చితమైన నిఘా సమాచారం, భారత సాయుధ దళాల అమోఘమైన ఫైర్? పవర్?కు- ఆపరేషన్ సిందూర్ ప్రతిబింబమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుక్రవారం అన్నారు. దిల్లీలో వివిధ సంస్థల నిఘా సమాచార భాగస్వామ్యం కోసం కేంద్రాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా ఈ మేరకు వ్యాఖ్యానించారు. 26/11 ముంబయి ఉగ్రదాడుల తర్వాత ఇంటెలిజెన్స్? బ్యూరో కింద మల్టీ ఏజెన్సీ సెంటర్ ఏర్పాటు చేశారు. వివిధ ఏజెన్సీల మధ్య సకాలంలో సమాచారం పంచుకునే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా బారత్- పాక్?, పీఓకేలోని 9 ఉగ్ర శిబిరాలపై మెరుపు దాడులు చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. మే10న ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి. అయితే ఇప్పటికైతే తమ ఆపరేషన్?ను నిలిపివేశామని, తమ భవిష్యత్తు చర్యలు పాకిస్థాన్? బిహేవియర్?పై ఆధారపడి ఉంటాయని ప్రధాని మోదీ తేల్చి చెప్పారు. అంతేతాకుండా న్యూక్లియర్? బూచిని చూపి భారత్?ను ఇబ్బందిపెట్టలేరని గట్టి వార్నింగ్ ఇచ్చారు. మౌంట్? మకాలుపై ఇదిలా ఉండగా, ఇటీవల ఏప్రిల్ 19న ప్రపంచంలోని ఐదో ఎత్తైన శిఖరం మౌంట్ మాకాలును(8,485 మీటర్లు)

## అనంతపురం జిల్లాలో రెన్యూ పవర్ భారీ

# ప్రాజెక్టుకు భూమిపూజ

- రూ.22 వేల కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ కాంప్లెక్స్ నిర్మాణం
- మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం
- ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10 వేల మందికి ఉపాధి అవకాశాలు
- ఏపీని క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి




## పాక్‌కు తుర్కియే

# అండదండలు..

- పాకిస్థాన్‌కు తుర్కియే చారిత్రక, మతపరమైన బంధాలతో మద్దతు
- భారత్‌తో సరిహద్దు కార్యకలాపాల్లో పాక్ టర్కిష్ డ్రోన్ల వినియోగం
- కశ్మీర్ వంటి అంశాలపై పాక్ వాదనకు అంతర్జాతీయంగా తుర్కియే వంత
- గల్ఫ్ దేశాల ఆధిపత్యానికి పోటీగా ముస్లిం దేశాల్లో పలుకుబడికి యత్నం
- ఇరు దేశాల మధ్య వాణిజ్యం, రక్షణ, ఇంధన రంగాల్లో కీలక ఒప్పందాలు




ఢిల్లి: అంతర్జాతీయ సంబంధాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరనేది జగమెరిగిన సత్యం. ఈ నేపథ్యంలో, భారత్‌తో చారిత్రకంగా సత్సంబంధాలు నెరుపుతున్నప్పటికీ, కొన్ని కీలక సమయాల్లో పాకిస్థాన్‌కు తుర్కియే అందిస్తున్న మద్దతు పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. ముఖ్యంగా, ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తూ, భారత్‌కు వ్యతిరేకంగా కార్యకలాపాలు సాగిస్తున్న పాకిస్థాన్‌కు తుర్కియే ఎందుకు అండగా నిలుస్తోందనేది ఆసక్తికరమైన అంశం. దీని వెనుక అనేక చారిత్రక, సైద్ధాంతిక, వ్యూహాత్మక, భౌగోళిక రాజకీయ కారణాలున్నాయి.

### చారిత్రక, సాంస్కృతిక బంధాలు

తుర్కియే, పాకిస్థాన్ మధ్య సంబంధాలు ఒట్టోమన్ సామ్రాజ్యం కాలం నాటివి. బ్రిటిష్ ఇండియాలోని ముస్లింలు (ప్రస్తుత పాకిస్థాన్) ఒట్టోమన్ ఖలీఫత్‌కు విధేయత ప్రకటించారు.

## హంద్రీనీవా కాలువ పనులు మరింత

# వేగవంతం చేస్తాం




- హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు పరిశీలించిన మంత్రి- ప్రతివారం పురోగతిపై సమీక్ష
- ‘ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.
- హంద్రీనీవా పనులను గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ధ్వజమెత్తారు.

అమరావతి : హంద్రీనీవా కాలువ పనులు మరింత వేగవంతం చేస్తామని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం మలకవేములలో

## అంతర్జాతీయ యోగాడేపై

# సీఎం చంద్రబాబు సమీక్ష..

### అధికారులకు కీలక ఆదేశాలు

- అంతర్జాతీయ యోగాడేపై సీఎం చంద్రబాబు శుక్రవారం నాడు సమీక్ష నిర్వహించారు.
- విశాఖపట్నంలో జరిగే యోగాడేలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొంటారని చెప్పారు.
- జూన్ 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా డే చరిత్రలో నిలిచి పోవాలని ఉద్ఘాటించారు.
- విశాఖపట్నంలో లక్షల మందితో ప్రధానమంత్రి నరేంద్రమోదీ యోగాసనాలు చేస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.
- ఏపీవ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.




అమరావతి: అంతర్జాతీయ యోగాడేపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇవాళ(శుక్రవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. మే 21వ తేదీ నుంచి జూన్ 21వ తేదీ వరకు యోగా మంత్‌ను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి గ్రామంలో యోగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా డే

## భారత బలగాలు తిరుగులేని

# ధైర్య సాహసాలు ప్రదర్శించాయి




- భారత్‌కు రక్షణ కవచంలా నిలిచిన మన భద్రతా దళాలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు
- ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారతదేశానికి, మన రక్షణ బలగాల రక్షణ కోసం పూజలు చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు.
- సైనిక బలగాలకు ఆధ్యాత్మిక సంఘీభావం ప్రకటిస్తున్నామని

## హాట్ హాట్ గా

# దిశ మీటింగ్




- అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో అధికారుల అలసత్వం...
- అధికారుల గైర్హాజరు పై ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

హైదరాబాద్ : దిశ కమిటీ మీటింగ్ హాట్ హాట్ గా సాగింది. అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో అధికారుల అలసత్వం... ప్రోటోకాల్ పాటించక పోవడం.. అధికారుల గైర్హాజరు పై ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు అధ్యక్షతన దిశ కమిటీ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య, చిన్నమైల్ అంజిరెడ్డి, కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, అడిషనల్ కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిఆర్ డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా అధికారులు

## గ్రేటర్‌లో స్మార్ట్ పోల్స్

# ఫ్యూచర్ సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు

### విద్యుత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం

- విద్యుత్‌శాఖ సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- ఫ్యూచర్?సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్? లైన్లు
- గ్రేటర్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటు
- రాష్ట్రంలో అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్? సరఫరా చేస్తున్నామని అధికారులు సీఎం
- వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం చేపట్టే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్?కు భారీ డిమాండ్?




హైదరాబాద్: ఫ్యూచర్?సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్? లైన్లు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. ఇక్కడ విద్యుత్? టవర్లు, లైన్లు, స్తంభాలు కనిపిం చకూడదని ఆదేశించారు. గ్రేటర్ పరిధిలో స్మార్ట్?పోల్స్?ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని సూచించారు. సచివాలయం, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో ముందుగా ప్రయత్నించాలన్నారు. 160 కిలో మీటర్ల అవుటర్ రింగ్ రోడ్ పొడవునా సోలార్ విద్యుత్ వినియోగించుకునేలా ప్రణాళిక చేయాలని, జీహెచ్ఎంసీ పరిధిలోని ఫుట్ పాత్?లు, నాలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్?లో విద్యుత్? శాఖపై ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి సమీక్ష నిర్వహించారు.

## వడ్ల కొనుగోలును వేగవంతంగా

# పూర్తి చేయాలి..

### అధికారులకు మంత్రి కీలక ఆదేశాలు




రాష్ట్రంలోని జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా మిల్లులకు త్వరగా తరలించేలా అధికారులు ప్రత్యేక చర్యలు

కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,

మహబూబాబాద్ : హైదరాబాద్ డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావులు యాసంగి ధాన్యం సేకరణ పై జిల్లా కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్ల కొనుగోలు విషయంలో ప్రతి రైతు ఇబ్బందిపదకుండా,

## ప్రధాని మోదీ సంకల్పం,ఆర్మీ పవర్?కు

# 'ఆపరేషన్ సిందూర్ ప్రతిబింబం

మొదటి పేజి తరువాయి

విజయవంతంగా అధిరోహించిన ఐటీబీపీని అమిత్? షా అభినందించారు. "ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూ సిబ్బంది పర్వత శిఖరంపై తిరంగ జెండాను ఎగురవేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తీసుకొచ్చిన స్వచ్ఛ భారత్ అభియాన్ స్ఫూర్తితో పరిశుభ్రతా డ్రైవ్‌ను నిర్వహించారు. 150 కిలోల చెత్తను తొలగించారు" అని ఐటీబీపీ జవాన్లను కొనియాడారు. సిబ్బంది ధైర్యం, నిబద్ధతపై అమిత్? షా ప్రశంసలు కురిపించారు. కేంద్ర సాయుధ పోలీసు దళం విభాగమైన ఐటీబీపీ ఈ శిఖరాన్ని అధిరోహించడం ఇదే మొదటిసారి అని సీఏపీఎఫ్? తెలిపింది. మౌంట్ మకాలు చైనా-నేపాల్ సరిహద్దులో ఉంది. మార్చి 21న దిల్లీలోని ఐటీబీపీ ప్రధాన కార్యాలయంలో ఈ చారిత్రాత్మక అంతర్జాతీయ పర్వతారోహణ యాత్ర ప్రారంభమైంది. డిప్యూటీ కమాండెంట్ అనూప్ కుమార్ నేగి నేతృత్వంలో, డిప్యూటీ కమాండెంట్ నిహాస్ సురేష్ డిప్యూటీ లీడర్‌గా, 12 మంది సభ్యుల యాత్రా బృందాన్ని ఆరుగురు సభ్యులతో రెండు గ్రూపులుగా విభజించారు. ఈ యాత్రలో భాగంగా రెండు బృందాలు మౌంట్ మకాలు, మౌంట్ అన్నపూర్ణను (8,091 మీటర్లు) అధిరోహించారు. విజయవంతమైన అధిరోహకులలో అసిస్టెంట్ కమాండెంట్ సంజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ సోనమ్ స్టోబ్దాన్, ప్రదీప్ పన్వర్, బహదూర్ చంద్, కానిస్టేబుల్ విమల్ కుమార్ ఉన్నారు.

## భారత బలగాలు తిరుగులేని

# ధైర్య సాహసాలు ప్రదర్శించాయి

మొదటి పేజి తరువాయి

అమరావతి: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి యావత్ దేశాన్ని కదిలించిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. జాతీయ భద్రత కోసం జనసేన ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని అన్నారు. సైనిక బలగాలకు ఆధ్యాత్మిక సంఘీభావం ప్రకటిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఇలాంటి సమయంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద మూలాలపై, వారికి సహకరిస్తున్న పాకిస్థాన్ ఆర్మీపై దాడులు చేసి ఉగ్రమూకలను అంతం చేసి తిరుగులేని ధైర్య సాహసాలను భారత బలగాలు ప్రదర్శించాయని పవన్ కల్యాణ్ చెప్పారు. భారత్‌కు రక్షణ కవచంలా నిలిచిన మన భద్రతా దళాలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారతదేశానికి, మన రక్షణ బలగాల రక్షణ కోసం పూజలు చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. తమిళనాడులోని దేవసేనాని సుబ్రహ్మణ్య స్వామి వారి 6 షష్ఠ షణ్ముఖ ఆలయాల్లో, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 4 సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల్లో, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ వారి ఆలయంలో, అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో, ఇతర ఆలయాలు, మసీదుల్లో, చర్చిల్లో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ క్రమంలో జనసేన నేతలకు, జనసైనికులను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. మతాలకు అతీతంగా ఈ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్న నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకునేందుకు, ఉగ్రవాదాన్ని తుద ముట్టించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా, బలంగా నిలబడుదాం, భారత దేశపు ఐక్యతను చాటి చెబుదామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## హంద్రీనీవా కాలువ పనులు మరింత వేగవంతం చేస్తాం

మొదటి పేజి తరువాయి

హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు మంత్రి పరిశీలించారు. ప్రతివారం పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని మంత్రి తెలిపారు. అధికారులతో కలిసి కాలువ వెంట పనులు గమనిస్తూ మంత్రి నిమ్మల పనుల పురోగతిపై అక్కడికక్కడే వివరణ ఇచ్చారు. పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. హంద్రీనీవా పనులను గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాలువ లైనింగ్ అభివృద్ధి పనులు వేగవంతంగా చేసేందుకు సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని మంత్రి అన్నారు. 'ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ప్రతీవారం పనుల పురోగతిపై అధికారులతోనూ సంబంధిత ఏజెన్సీ లతోనూ సమీక్ష జరుపాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా పనులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నాం. గతంలో ఎన్నడూ జరగని విధంగా పనులు వేగంగా జరుగుతున్నాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.'

## అంతర్జాతీయ యోగాడేపై సీఎం చంద్రబాబు సమీక్ష..

మొదటి పేజి తరువాయి

చరిత్రలో నిలిచి పోవాలని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖపట్నం పర్యటనను విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రికార్డు సృష్టించేలా విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగాడేకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఏపీవ్యాప్తంగా ప్రతి గ్రామం, వార్డులో కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నెలరోజుల పాటు యోగా ప్రాక్టీస్ చేసిన వారికి సర్టిఫికెట్ అందజేస్తామని తెలిపారు. విశాఖపట్నంలో లక్షల మందితో ప్రధానమంత్రి నరేంద్రమోదీ యోగాసనాలు చేస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆర్కే బీచ్ నుంచి సముద్రతీరం పొడవునా లక్షల మందితో యోగా డే నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. యోగా డే అనంతరం కూడా ఏపీలో యోగా సాధన ఒక వ్యాపకంగా మారాలని సూచించారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొనే అంతర్జాతీయ యోగాడే కార్యక్రమ నిర్వహణపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్షించారు

## వడ్ల కొనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలి..

# అధికారులకు మంత్రి కీలక ఆదేశాలు

నష్టపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తుందని, ఇప్పటికే ధాన్యం కొనుగోలు చివరి దశలో ఉందని, ఇంకా రానున్న పది పదిహేను రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని ఈ మధ్యలో అనుకోని వర్షాల వల్ల, అధిక ఉష్ణోగ్రతల వల్ల రైతులకు ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా మిల్లులకు త్వరగా తరలించేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అదే విధంగా వర్షాలు పడుతున్నందున వడ్ల కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటలలో రైతుల ఖాతాలలో జమ చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా సన్న వడ్లకు బోనస్ ను అందజేస్తుందని అన్నారు. కొన్ని చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ప్రచురితమైన వార్తలపై ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షిస్తూ తప్పుడు వార్తలపై స్పందించి వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె.వీరాబ్రహ్మాచారి, సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ గత సీజన్ తో పోలిస్తే ఈ సారి కొనుగోలు నాలుగింతలు పెరిగిందన్నారు. అందుకు తగినట్లుగా జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 1 లక్షా 16 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, సుమారు 1 లక్షా 03 వేల ధాన్యాన్ని మిల్లులకు తరలించామని, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రత్యేకంగా అధికారులు నియమించి రవాణా తదితర ఏర్పాట్లపై పకడ్బందీ చర్యలు తీసుకున్నామని నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఎక్కడ జాప్యం లేకుండా ఇబ్బందులు లేకుండా జిల్లా వ్యాప్తంగా చర్యలు తీసుకున్నామని ఆయన వివరించారు,ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఎ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేష్వర్లు, డిఎస్ఓ ప్రేం కుమార్, డిఎంసివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, డి.ఎ.ఓ విజయ నిర్మల, డిహెచ్ఓ మరియన్న, ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్‌లో స్మార్ట్ పోల్స్

# - ఫ్యూచర్ సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు



ఈ సమీక్షలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అధికారులు పాల్గొన్నారు. భవిష్యత్ అవసరాలపై దృష్టి : వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం చేపట్టే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్?కు భారీ డిమాండ్? ఏర్పడుతుందని సీఎం అన్నారు. విద్యుత్? అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. క్లీన్ ఎనర్జీ, పంప్డ్ స్టోరేజ్?పై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, కొత్తగా అమల్లోకి తెచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీపై దృష్టి సారించాలని సీఎం చెప్పారు. విద్యుత్ ఉత్పత్తిలో ప్రపంచ దిగ్గజ సంస్థలకు అవకాశం ఇవ్వాలని సీఎం తెలిపారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని మెట్రో విస్తరణ, రైల్వే లైన్లు, ఇతర పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్?ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. భవిష్యత్?లో డేటా సెంటర్ల హబ్?గా హైదరాబాద్? మారబోతోందన్నారు. హైదరాబాద్?లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు. విద్యుత్? అవసరాలపై హెచ్?ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. విద్యుత్? డిమాండ్?కు అనుగుణంగా సబ్?స్టేషన్లు అప్?గ్రేడ్? చేయాలన్నారు. విద్యుత్?లైన్ల ఆధునీకరణపై దృష్టి సారించాలని అధికారులకు సీఎం రేవంత్? రెడ్డి కీలక సూచనలు చేశారు. విద్యుత్? డిమాండ్? 17,162 మెగావాట్లు : ఈ ఏడాది విద్యుత్? డిమాండ్? 17,162 మెగావాట్లకు చేరినట్లు అధికారులు సీఎం రేవంత్?రెడ్డికి వివరించారు. గతేడాదితో పోల్చితే విద్యుత్? డిమాండ్? 9.8 శాతం పెరిగిందన్నారు. 2025-26లో విద్యుత్? డిమాండ్? 18,138 మెగావాట్లకు పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 2034-35 వరకు డిమాండ్? 31,808 మెగావాట్లకు చేరుతుందని భవిష్యత్? అంచనాలను సీఎంకు చెప్పారు. రాష్ట్రంలో అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్? సరఫరా చేస్తున్నామని అధికారులు సీఎం రేవంత్?రెడ్డికి వివరించారు.

# పాక్‌కు తుర్కియే అండదండలు..

మొదటి పేజి తరువాయి

ఈ ఉమ్మడి ఇస్లామిక్ వారసత్వం ఇరు దేశాల మధ్య దీర్ఘకాలంగా సోదరభావాన్ని పెంపొందించింది.

### వ్యూహాత్మక, సైనిక భాగస్వామ్యం

పాకిస్థాన్‌కు ఆయుధాలు సరఫరా చేసే దేశాల్లో తుర్కియే రెండో అతిపెద్ద దేశంగా ఉంది. పాకిస్థాన్ సైన్యాన్ని ఆధునీకరించడంలో, ముఖ్యంగా అత్యాధునిక డ్రోన్లు, నౌకాదళ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంలో తుర్కియే కీలక పాత్ర పోషిస్తోంది. భారత్‌పై సరిహద్దు కార్యకలాపాల్లో పాకిస్థాన్ టర్కిష్ నిర్మిత డ్రోన్లను ఉపయోగించినట్లు ఇటీవలి నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇది వారి మధ్య రక్షణ సహకారం ఎంత లోతుగా ఉందో తెలియజేస్తోంది.

### రాయబార, సైద్ధాంతిక ఏకాభిప్రాయం

అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ నేతృత్వంలో, తుర్కియే కీలక అంతర్జాతీయ సమస్యలపై, ముఖ్యంగా కశ్మీర్ వివాదంపై పాకిస్థాన్ వాదనకు స్థిరంగా మద్దతు ఇస్తోంది. ఐక్యరాజ్యసమితి వంటి ప్రపంచ వేదికలపై తరచుగా పాకిస్థాన్ వాదననే ప్రతిధ్వనిస్తోంది. ఇస్లామోఫోబియాను ఎదుర్కోవడం, అంతర్జాతీయంగా ముస్లింల ఐక్యతను ప్రోత్సహించడం వంటి అంశాల్లో కూడా ఇరు దేశాలు సహకరించుకుంటున్నాయి.

### భౌగోళిక రాజకీయ అంచనాలు

గల్ఫ్ అరబ్ శక్తులు, ముఖ్యంగా సౌదీ అరేబియా, యూఏఈలతో ఉన్న పోటీ కారణంగా కూడా తుర్కియే పాకిస్థాన్‌తో జతకడుతోంది. పాకిస్థాన్, మలేషియా వంటి గల్ఫ్ యేతర ముస్లిం దేశాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవడం ద్వారా, తుర్కియే ముస్లిం



ప్రపంచంలో తన ప్రభావాన్ని విస్తరించుకోవడానికి, ప్రాంతీయ పోటీదారులను సమతుల్యం చేయడానికి ప్రయత్నిస్తోంది.

### నాయకత్వ బంధాలు, ఆర్థిక సహకారం

ఇరు దేశాల నాయకుల మధ్య బలమైన వ్యక్తిగత సంబంధాలు కూడా ఈ బంధాన్ని పటిష్టం చేస్తున్నాయి. అధ్యక్షుడు ఎర్డోగాన్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తరచుగా ఒకరినొకరు "సోదరులు" అని సంబోధించుకుంటారు. ఎర్డోగాన్ అనేకసార్లు పాకిస్థాన్‌ను సందర్శించి, ఉన్నత స్థాయి వ్యూహాత్మక సమావేశాలకు సహ-అధ్యక్షత వహించారు. వాణిజ్యం, పెట్టుబడులు, వివిధ రంగాల్లో సహకారాన్ని పెంపొందించడానికి ఇరు దేశాలు అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 5 బిలియన్ డాలర్లకు పెంచాలని, ద్వంద్వ పౌరసత్వ కార్యక్రమాలను సులభతరం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి.

ఇంధన, ఆర్థిక రంగాల్లో విస్తరిస్తున్న బంధం

పాకిస్థాన్ అభివృద్ధి చెందుతున్న ఇంధన రంగంలో తన ఉనికిని పెంచుకోవడానికి తుర్కియే చురుకుగా ప్రయత్నిస్తోంది. టర్కిష్ ప్రభుత్వ రంగ చమురు, గ్యాస్ కంపెనీ టీపీఏఓ , పాకిస్థానీ సంస్థలతో కలిసి 40 ఆఫ్‌షోర్ ఆయిల్ అండ్ గ్యాస్ బ్లాక్‌ల కోసం ఉమ్మడిగా బిడ్ చేయడానికి ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇది వారి వ్యూహాత్మక ఇంధన భాగస్వామ్యాన్ని మరింతగా పెంచడంలో, ప్రాంతీయ ఇంధన భద్రతకు దోహదపడటంలో ఒక ముఖ్యమైన అడుగు. మౌలిక సదుపాయాలు, నిర్మాణ రంగాల్లో పాకిస్థాన్ ప్రత్యేక ఆర్థిక మండలాల్లో ) తుర్కియే పెట్టుబడులు పెడుతోంది.

### సాంకేతిక, పారిశ్రామిక సహకారం

ఇంధన రంగంలో నైపుణ్యాన్ని పంచుకోవడానికి, పెట్టుబడులను సులభతరం చేయడానికి తుర్కియే, పాకిస్థాన్ సాంకేతిక కార్యవర్గాలను ఏర్పాటు చేస్తున్నాయి. రక్షణ సాంకేతిక పరిజ్ఞానంలో జాయింట్ వెంచర్లు, సైనిక పరికరాల సహ-ఉత్పత్తి, సహకార శిక్షణపై దృష్టి సారించి, పాశ్చాత్య సరఫరాదారులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. భారత్‌తో సంబంధాలు దెబ్బతిన్నప్పటికీ, చారిత్రక సంబంధాలు, వ్యూహాత్మక ప్రయోజనాలు, భాగస్వామ్య సైద్ధాంతిక దృక్పథాల ఫలితంగా తుర్కియే పాకిస్థాన్‌కు స్థిరంగా మద్దతు ఇస్తోంది. రక్షణ, దౌత్య సహకారం ఈ బంధాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయి. ఈ పరిణామాలు దక్షిణాసియా ప్రాంతంలో భద్రతా సమీకరణాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.

## అనంతపురం జిల్లాలో రెన్యూ

# పవర్ భారీ ప్రాజెక్టుకు భూమిపూజ

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌ను పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామిగా నిలపాలన్న లక్ష్యంతో ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, అనంతపురం జిల్లా, గుంతకల్లు నియోజకవర్గం, బేతపల్లి గ్రామంలో రెన్యూ పవర్ సంస్థ ఏర్పాటు చేయనున్న రూ.22 వేల కోట్ల విలువైన భారీ హైబ్రిడ్ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు భూమిపూజ చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతితో పాటు వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "రెన్యూ పవర్ ప్రాజెక్టుకు మనం వేస్తున్న పునాదిరాయి, భారతదేశ క్లీన్ ఎనర్జీ విప్లవానికి పునాదిరాయి వంటిది. రూ.22 వేల కోట్ల పెట్టుబడితో రూపుదిద్దుకోనున్న ఈ ప్రాజెక్టు కేవలం గ్రిడ్‌లకు శక్తినివ్వడమే కాకుండా, నిరుద్యోగ యువత ఆశయాలకు ఊతమిస్తుంది" అని పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు కేవలం పరిశ్రమ కాదని, అదొక ఉద్యమమని, భవిష్యత్ తరాలకు ఇదొక వారధి అని ఆయన అభివర్ణించారు. "రెన్యూ పవర్ వారి పునరుత్పాదక ఇంధన సముదాయ ప్రారంభోత్సవం... సాహసోపేతమైన నిర్ణయానికి, స్థిరమైన ప్రగతికి చిహ్నం. ఈ చారిత్రాత్మక క్షణంలో భాగం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. రూ.22వేల కోట్ల పెట్టుబడితో చేపట్టే ఈ ప్రాజెక్ట్ రేపటి వెలుగుకు దారి చూపుతుంది. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు కేవలం పరిశ్రమ మాత్రమే కాదు... ఇది ఒక ఉద్యమం. ఈ రోజు మన కలలకు, భవిష్యత్ తరాలకు వారధి లాంటిది. భూమిపై సూర్యకాంతి, స్వచ్ఛమైన, అమూల్యమైన గాలి లభిస్తున్నప్పుడు భావితరం కోసం మరోగ్రహం కోసం ఎందుకు ఆలోచించాలి? శిలాజ ఇంధనాల నుండి భవిష్యత్ ఇంధనాల వినియోగం కోసం మేం ముందడుగు వేస్తున్నాం. భావితరాల కోసం ఒక ఉన్నత లక్ష్యంతో పని చేస్తున్నాం" అని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత వల్లే ఆంధ్రప్రదేశ్



క్లీన్ ఎనర్జీ రంగంలో ట్రెండ్ సెట్టర్‌గా నిలుస్తోందని లోకేశ్ కొనియాడారు. "ఇతరులు పాలసీలు చూసిన చోట ఆయన అవకాశాలను చూశారు. చంద్రబాబు గారి మార్గదర్శకత్వంలో రూపొందించిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ భారతదేశ హరిత విప్లవానికి బ్లూప్రింట్‌గా మారింది" అని ప్రశంసించారు. కేవలం 8 నెలల వ్యవధిలోనే టాటా పవర్, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్, వేదాంత సెరెంటికా, సెయిల్ ఇండస్ట్రీస్, బ్రూక్‌ఫీల్డ్ వంటి క్లీన్ ఎనర్జీ దిగ్గజాలను రాష్ట్రానికి రప్పించగలిగామని గుర్తుచేశారు.

### ప్రాజెక్టు వివరాలు ఉపాధి అవకాశాలు

అనంతపురంలో రెన్యూ సంస్థ నెలకొల్పనున్న ఈ పునరుత్పాదక ఇంధన కాంప్లెక్స్‌ను రెండు దశల్లో నిర్మించనున్నారు. తొలిదశలో రూ.7 వేల కోట్ల పెట్టుబడితో 587 మెగావాట్ల సౌర, 250 మెగావాట్ల పవన, 415 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజి యూనిట్లను ఏర్పాటు చేస్తారు. మొత్తం మీద రూ.22 వేల కోట్ల పెట్టుబడితో 1800 మెగావాట్ల సౌర, 1 గిగావాట్ పవన, 2000 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజి యూనిట్లను వివిధ దశల్లో నెలకొల్పుతారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా.

### తిరిగి వస్తున్న పరిశ్రమలు ప్రభుత్వ లక్ష్యాలు

ఐదేళ్ల విరామం తర్వాత రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ రంగం పునరుజ్జీవనం పొందుతోందని మంత్రి లోకేష్ అన్నారు. "గత ప్రభుత్వ హయాంలో పారిపోయిన కంపెనీలన్నీ మళ్లీ ప్రజాప్రభుత్వంలో తిరిగి వస్తున్నాయి. చంద్రబాబు బ్రాండ్ వల్లే రెన్యూ వంటి సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయి," అని పేర్కొన్నారు. 2029 నాటికి 72 గిగావాట్ల పునరుత్పాదక శక్తిని సాధించాలనేది ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర యువతకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా ఈ ప్రాజెక్టులు దోహదపడతాయని తెలిపారు. వచ్చే నెలలోనే మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలనే లక్ష్యంతోనే ఇటువంటి సంస్థలను ప్రోత్సహిస్తున్నామని, ఇక్కడ తయారయ్యే విద్యుత్ రాష్ట్రంతో పాటు దేశ అవసరాలకు ఉపయోగపడుతుందని వివరించారు. రెన్యూ సంస్థ ఛైర్మన్ సుమంత్ సిన్హా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకువెళుతోందని, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు ఉన్నాయని కొనియాడారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి, సీఎం చంద్రబాబు విజన్ తోడైందని, ఏపీలో ఏర్పాటు చేస్తున్న ఈ కాంప్లెక్స్ దేశంలోనే అతిపెద్దదని పేర్కొన్నారు. స్థానిక రైతులు సహకరించాలని ఆయన కోరారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు రాకతో స్థానిక రైతులకు ఎకరాకు రూ.35 వేల వరకు కౌలు లభిస్తుందని, వారి పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# హాట్ హాట్ గా దిశ మీటింగ్

మొదటి పేజి తరువాయి

హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, విద్య, ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, ప్రధాన మంత్రి ఆవాస్, కేంద్ర ప్రభుత్వం, ఎంపీ నిధులతో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రగతి పై అధికారులతో ఎంపీ సమీక్షించారు.

హైదరాబాద్‌లో తిరంగ యాత్ర

అనంతరం ఎంపీ మాట్లాడుతూ... కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన క్యాటిల్ షెడ్ నిరుపయోగంగా ఉండటం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాటిల్ షెడ్స్ ను ఉపయోగంలోని తీసుకురావాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. 16వ, 17వ లోక్ సభ సమయంలో ఎంపీ నిధుల ద్వారా మంజూరై పూర్తి కాని పనులు, నిధుల వివరాలు అందించాలని కోరారు. ప్రస్తుతం ఎంపీ లాడ్స్ కింద మంజూరైన 44 పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఎన్సాన్ పల్లి గ్రామం వద్ద 5 వెంటల్స్ తో ఫ్లై ఓవర్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా రంఘధాంపల్లి నుంచి బ్లాక్ ఆఫీస్ చౌరస్తా, జిల్లా గ్రంథాలయం వరకు పిల్లర్లతో ఫ్లై ఓవర్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు పేర్కొన్నారు. సూర్య పేట - సిరిసిల్ల జాతీయ రహదారి నిర్మాణం రైతులకు నష్టం కలగకుండా సిద్దిపేట రింగ్ రోడ్ మీదుగా ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.

కేజీ బంగారం రూ.20 లక్షలే.. ఈ ఆఫర్ కౌజు పిట్టలు కొన్నవారికే..

మెదక్ ఎల్కతుర్తి జాతీయ రహదారి వెంబడి ఓపెన్ డ్రైన్లపై మూతలు ఏర్పాటు చేయడంతో పాటుగా ఉపయోగకరమైన నీడ నిచ్చే మొక్కలు నాటించాలని ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. దుబ్బాక లో న్యాక్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేయాలని సూచించారు. హర్ ఘర్ సూర్య యోజన పథకం కింద దుద్దెడ గ్రామాన్ని తీసుకొని సోలార్ విద్యుత్ అందించాలని అన్నారు. నిర్మాణం పూర్తయి పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు అందించాలన్నారు.

పిల్లలమర్రిని సందర్శించిన ప్రపంచ అందగత్తెలు

అనధికారికంగా కాంట్రాక్ట్ వర్కర్లతో పనిచేయిస్తున్న విద్యుత్ లైన్ మెన్ లు, ఏఈల పై చర్యలు తీసుకోవాలన్నారు. క్వాలిఫైడ్ డాక్టర్లు లేని, అనధికారికంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులను సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని డీఎంహెచ్ వో ను ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా విద్యాశాఖ అధికారులు ప్రణాళిక బద్ధంగా విద్య బోధన చేయాలని అన్నారు. తుక్కాపూర్ లో ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మించి త్రాగు నీటి సమస్య రాకుండా చూడాలని అన్నారు. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి అందరికీ త్వరగా లోన్ శాంక్షన్ అయ్యేలా చూడాలని అన్నారు. అంతకు ముందు ఎంపీ రఘునందన్ రావు కు నూతనంగా నియమితులైన జిల్లా దిశ కమిటీ మెంబర్లు పూల మొక్కలు బహుకరించారు.

ప్రభుత్వ అధికారులకు తెలంగాణ కీలక సూచన

సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోండి

దిశ మీటింగ్ కు సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ గైర్హాజరు పై ఎంపీ రఘునందన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ ను ఆదేశించారు. సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన శిల్పారామం, నర్సింగ్ కాలేజ్, రైతు బజార్, నెక్లెస్ రోడ్డు నిర్మాణానికి వచ్చిన నిధులు, పనులు ఎంతవరకు పూర్తి అయ్యాయి అనే అంశాలపై నివేదిక సమర్పించాలని అధికారులను ఎంపీ రఘునందన్ రావు ఆదేశించారు.

# కాళేశ్వరం కుప్పకూలిందని..

హైదరాబాద్, : కాళేశ్వరం ప్రాజెక్టు కుప్పకూలిందని పదేపదే కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తున్నదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే తాజాగా నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) తన నివేదికలో సూచించినట్టుగా 7వ బ్లాక్‌ను తిరిగి నిర్మించి ప్రాజెక్టును వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆ పని తొందరగా చేయాలని సూచించారు. రాజకీయాలు ముఖ్యమా? రైతుల ప్రయోజనాలు ముఖ్యమా? అని నిలదీశారు. ఈ సంవత్సరం ఎస్సారెస్పీలో నీళ్లు లేక పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. కాలం కానప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతులకు వరప్రదాయని అని చెప్పారు. హైదరాబాద్‌లో గురువారం 'టీ న్యూస్'తో హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రజలకు అన్నీ తెలుసని, అన్నింటినీ గమనిస్తుంటారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్ల అవినీతి అని మంత్రి అంటుండగా, లక్షా యాభైవేల కోట్ల అవినీతి అని మరో మంత్రి చెప్తున్నారని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు చేసింది కేవలం రూ.94 వేల కోట్లేనని స్పష్టంచేశారు.

### కాళేశ్వరంతో 20 లక్షల ఎకరాల్లో పంట

'కాళేశ్వరం ప్రాజెక్టుతో ఒక ఎకరాకూ నీళ్లు ఇవ్వలేదని ఓ మంత్రి అన్నారు. కానీ, నిన్న సీఎం రేవంత్‌రెడ్డి 50 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చారని చెప్పారు. నిండు శాసనసభలో సాగునీటి రంగంపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసింది. అందులో కాళేశ్వరం ప్రాజెక్టులో కొత్త ఆయకట్టు, స్థిరీకరణ కింద 20 లక్షల ఎకరాల్లో పంట పండిందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మూడు బ్యారేజీలు, 98 కిలోమీటర్ల పేసర్ మేన్స్, 203 కిలోమీటర్ల టన్నెల్, 1,530 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్, 16 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 21 పంపింగ్ స్టేషన్లు.. ఇలా కాళేశ్వరం అంటే మెగా ప్రాజెక్టు. ఇందులో వందల కంపోనెంట్స్ ఉన్నాయి. అందులో ఒక కంపోనెంట్ మేడిగడ్డ. ఆ మేడిగడ్డలోని 7వ బ్లాక్‌లో రెండు పిల్లర్లు మాత్రమే కుంగిపోయాయి' అని హరీశ్‌రావు వివరించారు.

### తప్పని నిరూపిస్తే

### క్షమాపణ చెప్తావా రేవంత్

'మేము ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని రేవంత్‌రెడ్డి అంటున్నారు. ఒకవేళ ఉద్యోగాలు ఇచ్చినమని రుజువు చేస్తే క్షమాపణ చెప్తావా? ఇవ్వలేదు అంటే నేను ముకు నేలకు రాయడానికి సిద్ధంగా ఉన్న' అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. 2016 మే 27న ఇవాళ రేవంత్‌రెడ్డి ఎకడైతే ముఖ్యమంత్రిగా నియామకం పత్రాలు ఇచ్చారో అకడే మేము నియామక పత్రాలు ఇచ్చాము. ఒక ఇరిగేషన్ శాఖలోనే 1000 ఉద్యోగాలు ఇచ్చాము' అని హరీశ్‌రావు స్పష్టంచేశారు.

### మాట తప్పింది మీరు..

'రూ.2 లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తాం అని మాట తప్పారు. నిరుద్యోగ భృతి అన్నారు.. మాట తప్పారు. సంవత్సరంలోపే 2 లక్షల ఉద్యోగాలు అన్నారు.. మాట తప్పారు. మీరు ఇచ్చింది

శనివారం- 17 - మే - 2025

### శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల

# అఫిలియేషన్ ని రద్దు చేయాలి

### అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్.




కడప (కదిలించే వార్త) మే 16 : యోగి వేమన యూనివర్సిటీ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బ్రహ్మంగారి మఠం లోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల అఫిలియేషన్ ని రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) ఆధ్వర్యంలో యోగి వేమన యూనివర్సిటీ పరిపాలన భవనం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠం లోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల యూనివర్సిటీ అధికారులను మోసం చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా ఒక చోట అనుమతి ఉంటే మరొక చోట తరగతులు నిర్వహిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. కళాశాల యాజమాన్యం విద్యార్థులకు విజయవాడ ఆర్టీసీ బస్సు షెల్టర్, అన్నదాన సత్రంలో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మోసం చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు అని వారు తెలిపారు. బ్రహ్మంగారిమఠంలోని అన్నదాన సత్రంలో ఎలాంటి మౌలిక వసతులు కల్పించకుండా విద్యార్థుల నుంచి వేల రూపాయలు ఫీజులు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. బ్రహ్మంగారి వారోత్సవంలో భాగంగా సత్రంలో అన్నదానం నిర్వహిస్తుంటే మరోవైపు విద్యార్థులు అక్కడే పరీక్షలు రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది అని వారు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించకుండా, అధికారులను మోసం చేస్తూ సత్రంలో తరగతులు నిర్వహిస్తున్నటువంటి కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోని కళాశాల గుర్తింపు రద్దు చేయాలని కళాశాలలో సెల్ఫ్ సెంటర్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# కుప్పాలపల్లెలో భగవత సప్తాహ పఠనం



వేంపల్లె (కదిలించే వార్త) మే 16 :మండలంలోని కుప్పాలపల్లె గ్రామంలో భగవత సప్తాహ పఠనం చేశారు. కుప్పాలపల్లి గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయం నందు భగవత భక్త సమాజం ఆధ్వర్యంలో శుక్రవారం కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదురు గ్రామానికి చెందిన వెంకట శేషయ్య హాజరైనారు. ఈ సందర్భంగా భగవత భక్త సమాజం అధ్యక్షుడు చిన్న శివారెడ్డి, ఉపాధ్యక్షుడు పాపిరెడ్డి లు మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు భారీగా కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ఈ భగవత సప్తాహ పఠనం నిర్వహించినట్లు చెప్పారు. అలాగే ప్రతి రోజూ ఉదయం 5 నుంచి 6 గంటల వరకు భగవత్ గీతా పారాయణం ఉంటుందని చెప్పారు. ప్రతి రోజూ రాత్రి ఉపన్యాసాలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమం 16 వ తేది నుండి 22 వ తేది వరకు 6 రోజుల పాటు ఉంటుందని చెప్పారు. 22న హనుమాన్ జయంతి సందర్భంగా స్వామి వారి ఊరేగింపుతో పాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈకార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## ట్రిపుల్ ఐటీలో విద్యార్థులకు నాణ్యత విద్యను అందించండి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



వేంపల్లె (కదిలించే వార్త) మే 16 : ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో చదివే గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు. శుక్రవారం మండలంలోని ఇడుపులపాయ పంచాయతీలో ఉన్న ఆర్జీయూకేటీ పరిధిలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే ట్రిపుల్ ఐటీలోని ఆయా పరిసర ప్రాంతాలను కూడ పరిశీలించారు. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీకి జిల్లా కలెక్టర్ సందర్శించడంతో డైరెక్టర్ కుమార స్వామి గుప్తా పూలబొకేతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తాతో కలిసి ఆయా శాఖల అధికారులతో అడ్మినిస్ట్రేషన్ పై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమావేశం అయ్యారు. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో చదివిన పూర్వ విద్యార్థులు ఆయా రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నట్లు కలెక్టర్ దృష్టికి డైరెక్టర్ తెచ్చారు. అలాగే చిత్తూరు జిల్లాకు జాయింట్ కలెక్టర్ గా కూడ పని చేస్తున్నట్లు చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో విద్యా బోధన చేస్తున్నట్లు తెలిపారు. ట్రిపుల్ ఐటీ ప్రారంభంలో ఒక్కోక ట్రిపుల్ ఐటీకి 2వేల సీట్లు ఉండేవని ప్రస్తుతం 1000 సీట్లుకు కుదించడం జరిగిందని చెప్పారు. విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. పదోతరగతిలో ప్రతిభ కలిగిన గ్రామీణ విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలో చోటు కల్పిస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి డైరెక్టర్ తెచ్చారు. ఇతర దేశాల్లో కూడ ట్రిపుల్ ఐటీ పూర్వ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండి ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు. పాలనపరంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తేవాలని డైరెక్టర్ కు కలెక్టర్ సూచించారు.

### గండి ఆలయ పుణః నిర్మాణ పనులను

# పరిశీలించిన కలెక్టర్ చెరుకూరి శ్రీధర్..

### రెండు మాసాల్లో పూర్తి చేయాలని అధికారులకు సూచన..



చక్రాయపేట (కదిలించే వార్త) మే 16 :గండి క్షేత్రంలో జరుగుతున్న ఆలయ పునః నిర్మాణ పనులను రెండు మాసాలలో పూర్తిచేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశించారు. అంతకుముందు ఆయన ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు ఆలయ అర్చకులు కేసరి స్వామి, రాజస్వామి లు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు ఆలయ అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం నూతన ఆలయ పనులను పరిశీలించారు 70% మేరా పనులు పూర్తయ్యాయని మిగిలిన 30% పనులను రెండు మాసాలలో పూర్తిచేసి ఆలయం పుణ:ప్రారంభం చేసేలా చర్యలు తీసుకోవాలని ఈవో వెంకటసుబ్బయ్యకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి జడ్పిటిసి రవికుమార్ రెడ్డి, చక్రాయపేట జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి, మా రెడ్డి జోగిరెడ్డి గండి ఆలయ చైర్మన్ కావాలి కృష్ణ తేజ, మాజీ చైర్మన్ కల్లూరి వెంకటస్వామి, చక్రాయపేట ఎంపీపీ మాధవి బాలకృష్ణ, సచివాలయాల జేఏసీ కన్వీనర్ లోమడ రామాంజనేయరెడ్డి, గాలి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



### ఉపాధి పనుల్లో అవకతవకలకు

# పాల్పడితే చర్యలు తప్పవూ

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



వేంపల్లె (కదిలించే వార్త) మే 16 : జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో అవకతవకలకు పాల్పడితే అలాంటి సిబ్బంది, అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. జిల్లాలో జరుగుతున్న ఉపాధి పనుల్లో అవినీతి జరుగుతున్నదని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఇటీవల జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో శుక్రవారం వేంపల్లె పంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీలో సమీపంలో జరుగు తున్న ఉపాధి పనులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తనిఖీ చేశారు. అలాగే కూలీలతో పనులు, సౌకర్యాలు, బిల్లులు చెల్లింపుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఉపాధి హామీ పథకం కింద ఉద్యానవన పంటలను సాగు చేసిన నిమ్మ, చీనీ పంటలను కూడ పరిశీలించి రైతుల ద్వారా బిల్లులు చెల్లింపులు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలు డికెటి భూములను సాగు చేసుకొంటుంటే అలాంటి వారికి పట్టాలు ఇస్తామని జిల్లా కలెక్టర్ చెప్పడం జరిగింది. దీంతో అక్కడ పని చేస్తున్న ఉపాధి మహిళా కూలీ తాను డికెటి భూమిని సాగు చేసుకొంటున్నానని అయితే ఇంకా పట్టా ఇవ్వలేదని చెప్పడంతో వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ఆర్డీఓకు పిలిచి మహిళా కూలీకి పట్టాను ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో కూలీలకు మంచి నీటి సౌకర్యం కూడ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో జాగ్రత్తలు తీసుకొని పనులు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఉపాధి పనులను తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఉపాధి పనుల్లో అవినీతికీ పాల్పడిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. జాబ్ కార్డులు ఉన్న వారందరూ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి కింద వంద శాతం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని కాబట్టి రైతులు ఉద్యానవన పంటలను సాగు చేసుకోవాలని కోరారు. కూలీలు డబ్బులను వృధా చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చదివించుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత పుస్తకాలతో పాటు యూనిఫారం, మధ్యాహ్నం భోజనం పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. నాణ్యత గల విద్యను కూడ అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, తాహసిల్దారు హరినాథ్ రెడ్డి, ఎంపిడిఓ కుళాయమ్మ, ఉపాధి ఎపిఓ పార్వతి, ఉపాధి హామీ పథకం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హంద్రీనీవా సుజల స్రవంతి' పూర్తికి సీఎం చంద్రబాబు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాడు

ఫేజ్ - 1, 2 కింద 554 కి.మీ మేర కాలువ పనులకు

రూ.3,873 కోట్లు కేటాయింపు

కాలువ వెడల్పుతో 3,850 క్యూసెక్కులకు

పెరగనున్న నీటి సామర్థ్యం

5 నెలల కాలంలో లక్ష్యం మేర పనులు..వచ్చే నెలకల్లా

మొదటి దశ పనులు పూర్తి చేయాలని లక్ష్యం

రాష్ట్ర జలవనరుల శాఖ

మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు





మలక వేముల(కదిలించే వార్త) మే 16: రాయలసీమ జీవనాడి హంద్రీనీవా సుజల స్రవంతి నిర్మాణం పనులు వేగవంతం చేసి... త్వరితగతిన ప్రాజెక్టును పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టుదలగా ఉన్నారు అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిర్మలా రామానాయుడు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాలో పర్యటనలో భాగంగా ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని మలక వేమల హంద్రీనీవా ప్రధాన కాలువ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూహంద్రీనీవా ప్రాజెక్టులో ఫేజ్ - 1, 2 కింద 554 కి.మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు మొత్తం రూ.3,873 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఫేజ్-1 కింద రూ.696 కోట్లతోనూ, ఫేజ్-2 కింద రూ.1,256 కోట్లతో ప్రధాన కాలువ % 400), పుంగనూరు బ్రాంచ్ కాలువ 75) పనులు చేపట్టారు. పుంగనూరు బ్రాంచ్ కాలువ (75 - ఖఎ% 207) పనులను రూ.480 కోట్లతో ఈ ఏడాది జనవరిలో ప్రారంభించారు.ప్రాజెక్టు పూర్తయితే కింద కర్నూలు జిల్లాలో 77,094, నంద్యాల జిల్లాలో 2,906, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలు.మొత్తం 1,98,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. కింద అనంతపురం జిల్లాలో 33,617, సత్యసాయి జిల్లాలో 1,93,383, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు కలిపి మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో 6,02,500 ఎకరాలకు సాగునీరు లభిస్తుంది. మొత్తం 81 మండలాల్లో 33 లక్షల మందికి త్రాగు నీటి సరఫరాకు అవకాశం లభిస్తుంది. పేర్కొన్నారు.హంద్రీనీవా పనుల్లో నాణ్యత విషయం లో రాజీపడకూడదు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్ ఇంజనీర్లు సీఈ నాగరాజు, ఈ స్వరూప్ కుమార్, మురళి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు ఇతర ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలి

### వైద్యురాలు డా.లక్ష్మీప్రియా



వేంపల్లె (కదిలించే వార్త) మే 16 : డెంగ్యూ వ్యాధి నివారణ కావాలంటే ప్రతి ఒక్కరిలో అవగాహన ఉండాలని ప్రభుత్వ వైద్యురాలు లక్ష్మి ప్రియా పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమ కాటు వలన డెంగ్యూ వ్యాధి సోకుతుందని కాబట్టి ప్రతి ఒక్కరూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. వర్షాలు కురుస్తుడడంతో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. డ్రైడే ను కూడ పాటించి నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని కోరారు. నీటి కుంటల్లో గాంబుజియా చేపలు వేయాలని సూచించారు. జ్వరంతో పాటు విపరీతమైన కండరాలు, కీళ్ళు, నొప్పులు, వాంతులు లాంటివి ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ షఫిఉన్నీసా, సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్ వైజర్ ఫక్రుద్దీన్, వెంకటలక్ష్మి, అరుణాదేవి, అంకయ్య, ఎఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

# సత్యమయ్య ఇంట పెళ్లి సందడి

### - నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పయ్యావుల కేశవ్



కూడేరు (కదిలించే వార్త) మే 16: కూడేరు మండలం పి.నాగిరెడ్డిపల్లికి చెందిన టిడిపి నేత గోసుల సత్యమయ్య చిన్న కుమారుడు వివాహం శుక్రవారం కూడేరులోని టీటీడీ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది .ఈ వివాహ వేడుకలకు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి పెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతోపాటు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, మండల కన్వీనర్ చోళసముద్రం మురళి ,మండల నేతలు శివయ్య ,జయ ప్రకాష్ గౌడ్, పుట్ట నరేష్ ,బాట వెంకటేష్, బొమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో జయ హాస్పిటల్స్ యండి

# డాక్టర్ తౌటిరెడ్డి నర్సింగారెడ్డికి ఘన సన్మానం




హనుమకొండ (కదిలించే వార్త) మే 16: న్యూజెర్సీ తెలంగాణ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ తౌటిరెడ్డి నర్సింగారెడ్డి హన్మకొండ జయ హాస్పిటల్ యండి,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిని అమెరికా న్యూజెర్సీలో పింగల్ భగవాన్ రెడ్డి ఆద్యక్షతన ఘనంగా సన్మానించారు. మన తెలంగాణ ముద్దుబిడ్డ డాక్టర్ నర్సింగారెడ్డిని అమెరికాలో స్థిరపడ్డ ప్రవాస భారతీయ వ్యాపారవేత్తలు, తెలంగాణ తెలుగు వారు అందరు కలసి సన్మానించి గౌరవించడం ఎంతో గౌరవాన్ని సంతోషాన్ని ఇచ్చిందని, వరంగల్ ముద్దు బిడ్డ చిన్న వయస్సులోనే అంచెలంచెలుగా ఎదిగి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఐఎంఏ అధ్యక్షుడిగా, ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్ అధ్యక్షునిగా జాతీయ మెడికల్ సంఘం ఉపాధ్యక్షుడు గా పనిచేయడం మనకు గర్వకారణమని పింగలి భగువాన్‌రెడ్డి, తోట రవీందర్, దత్తారెడ్డి, శ్రీనివాసరెడ్డి, మల్లారెడ్డి, గోపి, క్రిష్ణ, లక్ష్మారెడ్డి, డాక్టర్ శ్రీపాల్ బాబా, ధ్రువ, డాక్టర్ శ్రీధర్ మొదలగు వారు మాట్లాడుతూ నర్సింగారెడ్డి వైద్య ఆరోగ్య సమాజసేవలను కొనియాడి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భముగ సన్మాన గ్రహీత డాక్టర్ టి నర్సింగారెడ్డి మాట్లాడుతూ అమెరికాలో స్థిరపడ్డ ప్రవాస భారతీయులు అందరు కలసి నన్ను సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని, సప్తసముద్రాలు దాటి వచ్చి వ్యాపార రీత్యా అమెరికాలో రోజువారి బిజీగా ఉండి వర్కింగ్ రోజు అయిన పెద్ద ఎత్తున హాజరై మన తెలంగాణ బిడ్డపై మీరు చూపించిన ఆదరాభిమానం, నాకు మీరు చేసిన ఘన సన్మానం ముఖ్యంగా బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, భగువాన్ రెడ్డి స్నేహితులను నా జీవితం లో మరచి పోలేనిదని మరుపురానిదని, మీరు అందరూ తెలంగాణ అభివృద్ధిలో కూడ మీ వంతు సహాయసహకారాలు ఉండాలని కోరుచూ అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర రైల్వే శాఖ సహాయ

# మంత్రి వి.సోమన్న కి ఘన స్వాగతం



అనంతపురం (కదిలించే వార్త) మే 16: అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వి.సోమన్న గారికి ఘన స్వాగతం లభించింది. శుక్రవారం నగరంలోని ఎంపీ నివాసం వద్ద కేంద్ర రైల్వే శాఖ మాత్యులను అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె.పార్థసారథి, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ డివిజనల్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా, రైల్వే డిఆర్ఎం సభ్యులు శివప్రసాద్, ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ సభ్యులు నరసింహులు, అంబిక వీక్షిత్, తదితరులు పాల్గొన్నారు.

## రౌండ్ టేబుల్ సమావేశానికి

# హాజరు కావాలి ఏపీ ఎమ్మార్పీఎస్




అనంతపురం (కదిలించే వార్త) మే 16: ఎస్సీ వర్గీకరణ రోస్టర్ లో మాదిగలకు మలలకు సమన్యాయం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు ఇరు రాష్ట్రాల చైర్మన్ పేరు పోగు వెంకటేశ్వరరావు మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర పర్యటనలో భాగంగా రేపు అనంతపురం ఎన్జీవో నందు రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

## ల్యాబ్ టెక్నషియన్ల టైమ్ స్కేల్ వర్తింప చేయడంపై

# మంత్రి నారా లోకేష్ హామీ...



ఉమ్మడి అనంతపురం జిల్లా, (కదిలించే వార్త) మే 16:రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖ లో పనిచేస్తున్న 166 మంది ల్యాబ్ టెక్నీషియన్ల టైం స్కేల్ వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్య మరియు ఐ టి.శాఖ మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. గురువారం నాడు గుత్తి సమీపంలో ఒక కాలేజీ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్న సందర్భంగా ఉమ్మడి అనంతపురం జిల్లా పశు సమర్ధక శాఖ లో పని చేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు తమకు టైం స్కేల్ వర్తింప చేయాలని వినతి పత్రం ఇచ్చారు.గత 5 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ బేసిస్ పై పశు సంవర్ధక శాఖలో 17,500 రూ॥ వేతనంతో పని చేస్తున్నామని, 2 సంవత్సరాల తరువాత జి.వో.నెం.5 ప్రకారం ల్యాబ్ టెక్నషియన్లకు టైమ్ - స్కేల్ 32,670/- రూ,వర్తింప చేసిందని, 2 వ సంవత్సరం గడిచిన తరువాత ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వకున్నా టైం స్కేల్ తీసి వేసి కాంట్రాక్ట్ నియామకం సమయంలో ఇచ్చిన 17500/- రూ లు మాత్రమే మరి ఇస్తున్నారని వారు తెలిపారు. అదే జీవో ప్రకారం వైద్య శాఖలో పనిచేస్తున్న ల్యాబ్ - టెక్నీషియన్లకు టైం స్కేల్ ఇస్తూనే వున్నారని,కానీ పశు సంవర్ధక శాఖలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లకు వేతనం పెంచాలే కాని తగ్గించడం ఎక్కడ లేదని మంత్రి వద్ద వారు వాపోయారు.చాలి చాలని వేతనంతో రోజు బస్ చార్జీలు పోగా మిగతా మొత్తం లో సంసారాలు నెట్టుకు రావడం కష్టతరంగా మారిందని వారు మంత్రి వద్ద బాధపడ్డారు.మూడు సంవత్సరాలుగా టైం స్కేల్ విషయమే అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళిన వారు పట్టించుకోగపోగా మా బ్రతుకులు దుర్భరమ య్యాయని వారు మంత్రతో విన్నవించారు. ఈ విషయం పరిశీలించి మీకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో ఉమ్మడి అనంతపురం జిల్లా ల్యాబ్ టెక్నీషియన్లు టీ.నాగవేణి, కె.గుల్షాద్ బేగం,ప్రసన్న తదితరులు వున్నారు.

## 16: ఓటరు జాబితాలో పేరు నమోదు, తొలగింపు,



పుట్టపర్తి,(కదిలించే వార్త) మే 16: ఓటరు జాబితాలో పేరు నమోదు, తొలగింపు, సవరణ, ఇతర క్లెయిములకు సంబంధించిన అంశాలపై చేసిన ధరఖాస్తుల స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొనే అవకాశాన్ని భారత ఎన్నికల కమిషన్ కల్పించిందని డిఆర్ఓ విజయ సారథి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో మినీ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ప్రతినిధులు తప్పులు లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, 18-19 వయసుగల యువత ఓటు నమోదు వంటి అంశాలపై తమ సూచనలు, సలహాలు అందించాలని కోరారు పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, ఓటర్ల రేషనలైజేషన్ ప్రక్రియలో రాజకీయ పార్టీలు భాగస్వాములు కావాలని కోరారు. దీనికోసం ముందుగానే ఆయా పార్టీలు తమ ఏజెంట్ల ద్వారా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, వివరాలను సేకరించి సన్నద్ధంగా ఉంటే ప్రక్రియను సులువుగా పూర్తి చేయవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలోకలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ ఎమ్మార్వో జాకీర్ హుస్సేన్ , టిడిపి పార్టీ ప్రతినిధులు ఎస్. ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ తరఫున కే లక్ష్మీనారాయణ, కే సాయి కృష్ణ, జనసేన పార్టీ ప్రతినిధి అబ్దుల్ ఖాదర్, బి శ్రీనివాసులు ,బిజెపి పార్టీ ప్రతినిధి టి భరత్ కుమార్, సిపిఎం పార్టీ ప్రతినిధి గంగదరి, బీఎస్పీ పార్టీ ప్రతినిధి ఏ సుబ్బరాయుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్. రవి నాయక్, ఎన్ కళ్యాణి కుమార్,ఇతర ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ

# స్వామివారి కళ్యాణ మహోత్సవం





కసాపురం (కదిలించే వార్త) మే 16: కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి కళ్యాణ మహోత్సవం వైభవంగా గ్రామోత్సవం 16.5.25 కరివేముల గ్రామంలో దేవనకొండ మండలం కర్నూలు జిల్లా శ్రీ శ్రీ శ్రీచెన్నకేశవులు స్వామి ఆలయంలో జరుగుచున్న ఉత్సవాల్లో భాగంగా గ్రామ పెద్దల సహకారంతో వేద పండితుల సారథ్యంలో తెల్లవారు జాము నుండి అభిషేకాలు హోమాలు శ్రీ చెన్నకేశవుల స్వామి కళ్యాణ మహోత్సవం మరియు శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కనుల పండుగగా జరిగినది ఆలయ ధర్మకర్తలు తలారి పరశురాముడు శకుంతలమ్మ దంపతులను గ్రామ పెద్దలు ఘనంగా స్వాగతం పలకడం జరిగింది కరివేముల గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ఆలయ అర్చకులు వెళ్లి కరివేముల గ్రామానికి రావాలని గుంటకల్ మండలం కసాపురం గ్రామం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం ధర్మకర్తలు తలారి శకుంతలమ్మ పరశు రాముడు సహకారం అందించడం వలన విజయవంతంగా జరిగిందన్నారు అనంతరం పెద్ద ఎత్తున అన్న ప్రసాదం వితరణ జరిగినది మరియు సాయంత్రం శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీ లక్ష్మీ నారాయణ స్వాముల గ్రామోత్సవం మహా అద్భుతంగా జరిగింది గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ మా గ్రామం ఆలయంలో శ్రీ లక్ష్మి నారాయణ స్వామి కళ్యాణం జరిపించాలని అనుకున్నప్పటి నుండి వర్షాలు రావడం చాలా శుభ పరిణామంగా భావిస్తున్నాం అని అన్నారు మాకు సహకారం అందించిన ధర్మకర్తలకు గ్రామం ప్రజలతరపున ధన్యవాదాలు తెలియజేశారు ఆలయ అర్చకులు జ్యోతిరావు మాట్లాడుతూ గ్రామ ప్రజలు పెద్దలు అందరూ ఐక్యతతో ఈ వేడుకలని ఘనంగా చేయడం జరిగినది వెంకటేష్ మాట్లాడుతూ చాలా చాలా ఆనందంగా ఉంది ఇద్దరి స్వాముల కళ్యాణాలు చూడడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు తలారి పరుశురాముడు మాట్లాడుతూ గ్రామము ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈరోజు ఈ కళ్యాణాలు జరగడం ఎక్కడ ఎవరు చూడనటువంటి కళ్యాణం శ్రీ చెన్నకేశవ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం చూడడం మా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో కరివేముల గ్రామ ప్రజలు మహిళలు ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.





# వివాహ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ



కళ్యాణదుర్గం (కదిలించే వార్త) మే 16: కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు శ్రీమతి సవితమ్మ సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు నాయకులు తదితరులు.

# షిరిడి సాయి దేవాలయానికి కార్పెట్లు వితరణ



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) మే 16: అనంతపురం తపోవనంలోని శివశక్తి సాయి దేవాలయంలో భక్తులకు పూజారులకు వినియోగించుకోవడానికి కార్పెట్లను మ్యాట్లను ఈ దినం సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ్ సాయికుమార్ ఆలయ ధర్మకర్త శ్రీరాములు వారి కుమారుడు దేవేంద్ర నాథ్ కు అందజేశారు గత కొన్ని సంవత్సరాలుగా ఈ దేవాలయంలో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని భక్తులు వినియోగించుకునే కొరకు కార్పెట్లను అందజేశామని వీటి కొనుగోలుకు పోలీస్ వెల్ఫేర్ కాంప్లెక్స్ లోని శ్రీ రాఘవేంద్ర సూపర్ మార్కెట్ యజమాని నిచ్చెనమెట్ల రాఘవేంద్ర మరియు వారి సతీమణి శ్వేతా రాఘవేంద్ర ఆర్థిక సాయం చేశారని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలియజేశారు

# అంబేద్కర్ గురుకులాల్లో సీట్లు పెంచాలి. (పి డి యస్ యు )

నియోజకవర్గానికి మూడు, లేదా నాలుగు అంబేద్కర్ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలి.

ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం.

కణేకల్ మండలంలో పత్రిక సమావేశంలో పీడీ ఎస్ యూ

అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు : మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ,




అనంతపురం(కదిలించే వార్త) మే 16: అనంతపురం జిల్లా లో వ్యాప్తంగా ఉన్నటువంటి అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అన్నీ తరగతులకు సీట్లు పెంచాలి త్రాగడానికి వాటర్ సదుపాయం, కల్పించాలి. అదేవిదంగా సన్న బియ్యం ను కూటమి ప్రభుత్వం అమలు చేయాలి. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి నియోజకవర్గానికి మూడు లేదా నాలుగు అంబేద్కర్ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలి. ఎందుకంటే పేద, మధ్య తరగతి విద్యార్థులు ఎక్కువ గా ఉన్నారు కావున నియోజకవర్గం కు రెండు, లేదా మూడు అంబేద్కర్ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసినట్లయితే పేద, మధ్య తరగతి విద్యార్థులు సంఖ్య తగ్గుతుంది కాబట్టి ఈ కూటమి ప్రభుత్వాన్ని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తున్నాం, లేని పక్షం లో పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీ కరం చుడుతామణి ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం, ఈ కార్యక్రమం లో పీడీ ఎస్ యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మండలం కార్యదర్శి మహీంద్రా, నాయకులు ఆనంద్ రాజు, కృష్ణ, సుబ్బు, అనిల్ తదితరులు పాల్గొన్నారు,

# మంత్రి లోకేష్ దృష్టికి పీటీసీ గ్రౌండ్ సమస్య

శాప్ ఛైర్మన్ రవినాయుడు విజ్ఞప్తి

తక్షణ పరిష్కారానికి లోకేష్ ఆదేశాలు



అనంతపురం, (కదిలించే వార్త) మే 16:అనంతపురంలోని పీటీసీ గ్రౌండులోకి క్రీడాకారులను, వాకర్స్‌ను లోపలికి అనుమతి ఒచకుండా అధికారులు ఇబ్బంది పెడుతున్న విషయాన్ని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు విద్యాశాఖామంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. గత ఐదు దశాబ్దాలుగా పీటీసీ గ్రౌండును వినియోగించుకుంటున్నామని, కానీ ఇటీవల కాలంలో మమ్మల్ని లోపలికి అనుమ తించడం లేదని పలువురు క్రీడాకారులు, వాకర్స్ కలిసి శాప్ ఛైర్మన్‌కు విన్నవించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అనంతపురం పర్యటనకు విచ్చేసిన మంత్రి లోకేష్‌కు క్రీడాకారుల, వాకర్ల సమస్యను వివరించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని శాప్ ఛైర్మన్ విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ హెూంమంత్రితో తక్షణమే మాట్లాడి సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఆదేశాలు జారీ చేశారు. పీటీసీ గ్రౌండుకు వచ్చే క్రీడాకారులను, వాకర్లను, ప్రజలను ఇబ్బందుకు గురిచేయొద్దని, ఇబ్బందులకు గురిచేసే అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి కృషి చేసిన మంత్రికి శాప్ ఛైర్మన్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# మేయర్ ను విమర్శించే అర్హత మీకు లేదు

టీడీపీ కార్పొరేటర్ల పై - వైసీపీ నాయకులు ధ్వజం..

కడప (కదిలించే వార్త) మే 16: వైసీపీ తరపున కార్పోరేటర్లుగా గెలిచి, లక్షలాది రూపాయలు అక్రమంగా సంపాదించి, విలువలు సాంప్రదాయాలకు పాతర వేసి స్వలాభం కోసం టిడిపిలో చేరి మేయర్ సురేష్ బాబుపై మా ట్లాడే స్థాయి మీకుందా అని వైసీపీ నుంచి టిడిపిలో చేరిన కార్పోరే టర్ల పై వైసిపి నాయకులు, కార్పొరేటర్లు మండిపడ్డారు. వైసీపీ కార్యాలయంలో ఈరోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసిపి నాయ కులు, కార్పొరేటర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మొదట నగరపాలక సంస్థ అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్ధిని కన్స్ట్రక్షన్ పేరుతో మేజరైన మేయర్ సురేష్ బాబు కొడుకు నిర్మాణ సంస్థను ప్రారంభిస్తే దీనిలో ఆయనకు ఏమి సంబంధం అన్నారు. నిర్మాణ సంస్థను ప్రారంభించేటప్పుడు మున్సిపల్ అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. పైగా మే అవినీతికి పాల్పడ్డాడని గ్లోబల్ ప్రచారం చేయడం తగదన్నారు. విలేకరుల సమావేశంలో మేయర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కార్పొరేటర్లకు చిత్తశుద్ధి ఉంటే తమ పదవులకు రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలో మరొకసారి గెలిచి మాట్లాడితే బాగుంటుం దన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం టిడిపిలో చేరిన మీరా నీతులుచెప్పేదని ప్రశ్నించారు. వచ్చే స్థానిక సంస్థలలో ఎన్నికలలో కూడా మరోసారి సురేష్ బాబు మేయర్ గా పనిచేస్తారని, ఎవరూ అడ్డుకోలేరని సవాల్ చేశారు. కడప నగర అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశారన్నారు. కేవలం ఎమ్మెల్యేకు కుర్చీ వేయలేదని కోపంతో కక్షగట్టి అధికార దుర్వి యోగానికి పాల్పడ్డారని అన్నారు. మహానాడు కోసం విచ్చలవిడిగా కోట్లుదండు కుంటున్నారని. ఆరోపించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు షఫీ, బాలస్వా మిరెడ్డి, వీరారెడ్డి, రామలక్ష్మణ్ రెడ్డి, బాబు, నాయకులు జయచంద్రా రెడ్డి. శ్రీరంజన్ రెడ్డి, మోతుకూరు సుబ్బరాయుడు, వెలిగండ్ల లక్ష్మయ్య, ఐస్ క్రీమ్ రవి, బసవరాజు, మల్లికార్జున కిరణ్, దాసరి శివ వినోద్, త్యాగరాజు పాల్గొన్నారు.




# ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ గా నియమితులైన అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ అన్న కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన. టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్

అనంతపురం (కదిలించే వార్త) మే 16: అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా వెంకట వెంకట శివుడు యాదవ్ అన్న కి కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో వెంకట శివుడు అన్నగారికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు బండమీద పల్లి కాయల రమణ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూటమి ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని దానికి నిజస్వరూపమే వెంకట శివుడు అన్న కి రాష్ట్ర పదవి దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు. వెంకట శివుడు అన్నగారు మరెన్నో పదవులు అనుభవించాలని దేవుని కోరుకుంటున్నాను అని కాయల రమణ యాదవ్ తెలియజేశారు.




# వాయునాళంలో కణితి.. పనిచేయని ఊపిరితిత్తులు

వృద్ధుడికి గాలి ఆడక విపరీతమైన ఆయాసం

సంక్లిష్టమైన చికిత్సతో నయం చేసిన కిమ్స్ సవీరా వైద్యులు

అనంతపురం(కదిలించే వార్త) మే 16: నగరానికి చెందిన కేశవరెడ్డి అనే 64 ఏళ్ల వృద్ధుడికి ఏడాది నుంచి విపరీతమైన దగ్గు, ఆయాసం వస్తున్నాయి. 20 రోజుల నుంచి జ్వరం రావడం, బరువు తగ్గిపోవడంతో పాటు ఆయాసం కూడా విపరీతంగా పెరిగింది. ఏమాత్రం ఊపిరి కూడా అందని పరిస్థితుల్లో అతడు కిమ్స్ సవీరా ఆస్పత్రికి వచ్చాడు. అతనికి పరీక్షలు, చికిత్స చేసిన కన్సల్టెంట్ క్లినికల్, ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్, ఎలర్జీ స్పెషలిస్ట్ డాక్టర్ యశోవర్ధన్ మంగిశెట్టి ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. "కేశవరెడ్డిని పరీక్షించినప్పుడు ఎడమ ఊపిరితిత్తికి వెళ్లే ప్రధాన వాయుమార్గం పూర్తిగా మూసుకుపోవడంతో అది పనిచేయడం మానేసిందని తెలిసింది. వెంటనే పునరుద్ధరించకపోతే ఊపిరి ఆడడం మరింతగా తగ్గిపోతుంది. బ్రాంకోస్కోప్ సాయంతో సమగ్రంగా పరీక్షించగా.. ఎడమ ఊపిరితిత్తికి దారితీసే ప్రధాన మార్గాన్ని అడ్డుకుంటూ ఒక పెద్ద కణితి ఏర్పడిందని గుర్తించాం. దాంతో అసలు అందులోకి గాలి వెళ్లే మార్గమే లేదు. ఫలితంగా ఊపిరితిత్తిలోని పైన, కింద భాగాలు రెండూ పూర్తిగా మూసుకుపోయాయి. సాధారణ బ్రీతింగ్ ట్యూబ్‌లు కూడా లోపలకు వెళ్లే అవకాశం లేకపోవడంతో పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది.



## ఎలా చేశారంటే...

మూసుకుపోయిన వాయు మార్గాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తెరవాలని వైద్యబృందం నిర్ణయించింది. ముందుగా రిజిడ్ బ్రాంకోస్కోపీ అనే పరికరంతో జాగ్రత్తగా ఆ కణితిని తొలగించడం ప్రారంభించాం. ఇందుకోసం ఎలక్ట్రోకాటెరీ (వేడి చేయడం), క్రయోథెరపీ (చల్లార్చడం) అనే పద్ధతులు ఉపయోగించాం. ప్రత్యేకంగా ఫోగర్టీ కాథెటర్ అనే బెలూన్ సాయంతో రక్తస్రావం కాకుండా జాగ్రత్త పడ్డాం. ఈ పద్ధతుల ద్వారా అత్యంత సురక్షితంగా ఆ కణితిని తొలగించాము. అది క్యాన్సరా, మరేదైనా ఇన్ఫెక్షనా అని తెలుసుకునేందుకు బయాప్సీకి పంపించాం. గణనీయమైన మార్పు ఈ కణితిని తొలగించిన తర్వాత వెంటనే కేశవరెడ్డికి ఆయాసం మొత్తం తగ్గిపోయి, ఊపిరి అందడం మొదలైంది. ఊపిరితిత్తి కూడా మళ్లీ పనిచేయసాగింది. కొన్ని మందులు వాడి, తగిన సంరక్షణతో చూసుకున్న తర్వాత.. ఎలాంటి ఇబ్బందులు లేకపోవడం, ఊపిరి కూడా బాగా అందుతుండడంతో ఆయనను డిశ్చార్జి చేశాం. అస్సలు ఊపిరి ఆడని పరిస్థితిలో వచ్చిన కేశవరెడ్డి.. హాయిగా నడుచుకుంటూ బయటకు వెళ్లారు.

## సాంకేతిక పరిజ్ఞానం కీలకం

పెద్ద పెద్ద శస్త్రచికిత్సలు చేయాల్సిన అవసరం లేకుండానే ఊపిరిని పునరుద్ధరించి ప్రాణాలు కాపాడేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడుతుందని ఈ కేసు నిరూపించింది. కణితులు, ఇన్ఫెక్షన్లు, మరేదైనా పరిస్థితి వల్ల వాయుమార్గంలో అడ్డంకులు ఏర్పడేవారికి ఇలాంటి సాంకేతికత ఒక వరంలా ఉపయోగపడుతుంది" అని డాక్టర్ యశోవర్ధన్ తెలిపారు.

## ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా..

# నేడే తిరంగా యాత్ర అందరూ జాతీయ జెండా చేత పట్టుకుని పాల్గొందాం..

విజయవంతం చేద్దాం మన సైనికులకు సంఘీభావం తెలుపుదాం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ శనివారం ఉదయం 8:00 గంటల నుండి 9:00 గంటల వరకు తిరంగా యాత్ర.. - : అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్స్ నుండి సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం వరకు తిరంగా యాత్ర

అనంతపురం, (కదిలించే వార్త) మే 16: ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా తిరంగా యాత్ర నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తెలిపారు.

**1. కార్యక్రమం ఉద్దేశం :**

- పెహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా, ఉగ్రవాదులను అణచడానికి మన భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా, దేశరక్షణ, సరిహద్దుల రక్షణలో అహర్నిశలు నిమగ్నమైన మన సైనికులకు సంఘీభావం తెలపడం కోసం మన అనంతపురములో అందరి సహకారంతో ఈ తిరంగా యాత్ర ను నిర్వహిస్తున్నాము.

**2.తేదీ, సమయం, స్థలం :**

- 17-05-2025, శనివారం ఉదయం 8:00 గంటల నుండి 9:00 గంటల వరకు ..మన అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న గ్రౌండ్స్ నుండి సప్తగిరి సర్కిల్ వద్ద ఉన్న జాతీయ జెండా స్తంభం వరకు తిరంగా యాత్ర నిర్వహిస్తున్నాము.

**3. ప్రత్యేక ఆహ్వానం :**



- గౌరవ ప్రజా ప్రతినిధులు, మాజీ సైనికులు, అన్ని వర్గాల నగర ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు , ఎన్జీఓలు, సామాజిక సంస్థలు, విద్యావేత్తలు, డాక్టర్లు, లాయర్లు, ప్రొఫెషనల్స్, వ్యాపార సంస్థలు, మీడియా, అధికారులు, ఉద్యోగులు, టీచర్లు, పోలీసులు, ఎన్ సీ సీ , ఎన్ ఎస్ ఎస్ క్యాడెట్స్ మరియు అన్ని వర్గాల ప్రజలు తిరంగా యాత్రలో పాల్గొని, విజయవంతం చేయాలని, మన సైనికులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**4. జాతీయ సమైక్యత మరియు గౌరవం :**

- ఆపరేషన్ సింధూర్ విజయవంతం సందర్భంగా ఆసేతు హిమాచలం ఉప్పొంగేలా..మన జాతీయ జెండా గౌరవాన్ని మరింత ఇనుమడింపు చేసేలా, మన దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం ప్రతిబింబించేలా నిర్వహిస్తున్న ఈ తిరంగా యాత్ర ర్యాలీ ప్రజలలో దేశభక్తిని పెంపొందించడమే కాకుండా మన త్రివిధ దళాల సైనికుల పట్ల మన రుణం తీర్చుకునేలా నిలుస్తుందన్నారు.

**5. ప్రత్యేక ఏర్పాట్లు :**

ప్రజల సౌకర్యార్థం ఎటువంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ మరియు భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది. అలాగే తిరంగా యాత్ర ర్యాలీ రూట్ పొడవునా త్రాగు నీరు, మెడికల్ టీమ్ సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగింది. మీడియాకు ఇబ్బంది లేకుండా విజువల్ మీడియా కవరేజీకి వీలుగా ర్యాలీ ముందు ఒక వాహనాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నాము. అదనంగా ర్యాలీ, మీడియా వాహనం ముందు డీజే సౌండ్ తో కూడిన ఒక వాహనాన్ని కూడా ఏర్పాటు చేసి దేశభక్తి గీతాలను ప్లే చేయడం కోసం ఏర్పాటు చేస్తున్నాము.

- 6. తిరంగా యాత్ర ర్యాలీ ముగింపు పాయింట్ లో మునిసిపల్ ఆఫీసు ఎదురుగా ఉన్న పెద్ద జాతీయ జెండా స్తంభం వద్ద అందరం జాతీయ గీతాలాపనతో తిరంగా యాత్ర ర్యాలీ ముగుస్తుంది. తిరంగా యాత్ర ర్యాలీలో అందరూ స్వచ్ఛందంగా పాల్గొందాం - మన సాయుధ దళాల సైనికులకు సంఘీభావం తెలుపుదాం.. మన ఉమ్మడి జిల్లా మురళి నాయక్ లాంటి అమర జవాన్లకు అశ్రు నివాళులు అర్పిద్దామన్నారు.

# పరిటాల ఇంటికి కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న, విమానయాన శాఖ మంత్రి రామమోహన్ నాయుడు

రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించి సమస్య పరిష్కరించండి

తిరుపతి రైలును రామగిరి మీదుగా వచ్చేలా చూడండి

రైల్వేశాఖ మంత్రికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తులు

విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన మంత్రి సోమన్న

అనంతపురం, (కదిలించే వార్త) మే 16: రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలలోని రైల్వే సమస్యల్ని.. ఎమ్మెల్యే పరిటాల సునీత రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్నకు విజ్ఞప్తి చేశారు. పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు జిల్లాకు వచ్చిన రైల్వే మంత్రి సోమన్న ఎమ్మెల్యే పరిటాల సునీత ఇంటికి వెళ్లారు. అనంతరం పరిటాల నివాసంలో కాసేపు సమావేశం అయ్యారు. ఎమ్మెల్యే సునీత, పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థను మంత్రి సోమన్న ఎంతో ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గంలో ఉన్న రైల్వే విభాగానికి సంబంధించిన అంశాలపై ఎమ్మెల్యే సునీత వినతి పత్రం అందజేశారు. ధర్మవరం నుంచి నాగసముద్రం మధ్య డబ్లింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో చైనేజ్ 171/600 వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రాంతం చుట్టుపక్కల ఇందిరమ్మ కాలనీ, కేతిరెడ్డి కాలనీ, టిడ్కో గృహాలు, రేగాటిపల్లి గ్రామాల ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు రాకపోకలు సాగిస్తుంటారన్నారు. లెవల్ క్రాసింగ్ గేట్ ఏర్పాటు చేయకపోవడం వలన పెద్దవాళ్లు, స్కూల్ పిల్లలు, రోజు కూలీలు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఇటీవల కాలంలో కేతిరెడ్డి కాలనీ వద్ద రైలు పట్టాలపై కొన్ని దుర్ఘటనలు కూడా చోటు చేసుకున్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఇక్కడ లెవల్ క్రాసింగ్ గేట్ లేక ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత కూడా రైల్వే మంత్రికి వినతి పత్రం



అందజేశారు. కదిరిదేవరపల్లి రైలులో పావగడ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల ప్రజలు తిరుపతికి వెళ్లాలంటే కంబదూరు,



కళ్యాణదుర్గం, రాయదుర్గం, బళ్లారి, గుంతకల్లు, అనంతపురం మీదుగా ధర్మవరంకు 260 కిలోమీటర్లు దూరం చుట్టి రావాల్సి వస్తోందన్నారు. అలా కాకుండా కంబదూరు నుంచి పేరూరు, రామగిరి మీదుగా నాగసముద్రం గేట్ వరకు కొత్త రైల్వే లైన్ వేస్తే సుమారు 2 వందల కిలోమీటర్లు పైగా దూరం తగ్గడంతోపాటు ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. కావున కంబదూరు-నాగసముద్రం మార్గంలో కొత్త రైల్వే లైన్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు.





ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తులపై మంత్రి సోమన్న సానుకూలంగా స్పందించారు. వెంటనే రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి.. వీటిని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామమోహన్ నాయుడు, ఇతర ఎమ్మెల్యేలు పరిటాల నివాసానికి విచ్చేసి అథిత్యం స్వీకరించారు.

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా



అన్నమయ్య జిల్లా (కదిలించే వార్త) మే 16: విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులను, అన్నమయ్య జిల్లా విద్యాసాగర్ నాయుడు ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనుమా నితులను విచారించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు తప్పని సరిగా వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

# రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి అరుదైన జ్ఞాపికను అందజేసిన జిల్లా కలెక్టర్



అనంతపురం, (కదిలించే వార్త) మే 16: అనంతపురం జిల్లా పర్యటనలో పాల్గొని శుక్రవారం నగరంలోని జేఎన్టీయూ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ నుంచి హెలిక్యాప్టర్ లో బయలుదేరి వెళ్లిన రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అరుదైన జ్ఞాపకం అందజేశారు. జిల్లా అడ్మినిస్ట్రేషన్ తరపున డిస్ట్రిక్ట్ గిఫ్ట్ హ్యాంపర్ ను మంత్రి నారా లోకేష్ కి జిల్లా కలెక్టర్ అందించారు. డిస్ట్రిక్ట్ గిఫ్ట్ హ్యాంపర్ లో అరటి నారతో చేసిన బ్యాగ్, పట్టు శాలువా, తోలుబొమ్మలాట తెలిపే బెడ్ ల్యాంప్, రాయదుర్గంలో తయారుచేసిన స్లింగ్ బ్యాగ్ తో కూడిన గిఫ్ట్ హ్యాంపర్ మంత్రికి జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా బ్యాగ్ గురించిన వివరాలను జిల్లా కలెక్టర్ తో ఆసక్తిగా మంత్రి అడిగి తెలుసుకున్నారు.

## శరవేగంగా హెచ్ఎన్ఎస్ఎస్

# కాలువ వెడల్పు పనులు చేపట్టాలి

జూలై 10 నాటికి పనులు పూర్తి చేయాలి.. ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదు

రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి పయ్యావుల కేశవ్

నెమ్మదిగా పనులు చేపట్టడంపై హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు, కాంట్రాక్టర్లపై మంత్రి ఆగ్రహం



అనంతపురం,(కదిలించే వార్త) మే 16: ఉరవకొండ పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వచ్చే జూలై 10వ తేదీకి హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను పూర్తి చేస్తామని చెప్పారని, అప్పటిలోపు హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా శరవేగంగా పనులు చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆదేశించారు. - శుక్రవారం ఉరవకొండ మండలంలోని కౌకుంట్ల దగ్గర 204 కిలోమీటర్ల నుంచి 210 కిలోమీటర్ల మధ్య హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను మంత్రి పయ్యావుల కేశవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులు నెమ్మదిగా చేపట్టడంపై హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు, కాంట్రాక్టర్లపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన దాని ప్రకారం వెడల్పు పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. కాలువ వెడల్పు పనులు, బ్రిడ్జి పనులు, మట్టి తొలగింపు, అన్ని రకాల పనులు సకాలంలో త్వరితగతిన పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సీఎం తెలిపిన విధంగా జూలై 10వ తేదీ నాటికి ఖచ్చితంగా పనులు పూర్తి చేయాలని, ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# అనంత నగరంలో మంత్రి నారా లోకేష్ కు జన నీరాజనం

### ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో కనివినీ ఎరుగని రీతిలో స్వాగతం

### తపోవనం సర్కిల్లో భారీ గజ మాలలు వేసి అభిమానం చాటుకున్న దగ్గుపాటి



అనంతపురం,(కదిలించే వార్త) మే 16: ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి అనంతపురం నగరానికి వచ్చిన నారా లోకేష్ ఘన స్వాగతం లభించింది. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో కనివినీ ఎరుగని రీతిలో మంత్రి లోకేష్ కు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం గుత్తి పర్యటన ముగించుకుని నగరానికి చేరుకున్న మంత్రికి తపోవనం సర్కిల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి రెండు భారీ గజమాలలు వేసి అభిమానం చాటుకున్నారు. ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ మంత్రి లోకేష్ ముందుకు సాగారు. అనంతరం శ్రీనగర్ కాలనీలోని జీఎంఆర్ కాంపౌండ్ లో జరిగిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆ తర్వాత ఇటీవల మరణించిన మాజీ ఎంపీ సైఫుల్లా కుమారుడు కేఎం జకీవుల్లా కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. అనంతపురంలోని వారి నివాసానికి వెళ్లిన మంత్రి ముందుగా జకీవుల్లా చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళులు అర్పించారు. జకీవుల్లా తండ్రి మాజీ ఎంపీ కేఎమ్ సైఫుల్లా ఇతర కుటుంబసభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబసభ్యులను ఓదార్చి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అక్కడి నుంచి మంత్రి నారా లోకేష్ తిరుగుపయనమయ్యారు. అనంతపురం నగరంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్న అన్ని కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలో అభివృద్ధి, రాజకీయ అంశాల గురించి మంత్రి లోకేష్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో చర్చించారు.



# గస్తీ విధులు పటిష్టం చేయాలి.

### పాత నేరస్థుల పై నిఘా ఉంచాలి.

### ప్రతి రోజు గ్రామాలు సందర్శించాలి.

### జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

### చిన్నమండెం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



రాయచోటి, (కదిలించే వార్త) మే 16: రాత్రి వేళలో గస్తీ విధులు పటిష్టం చేసి నేర నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిన్నమండెం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రిసెప్షన్ కేంద్రంలో రికార్డుల నిర్వహణ, ప్రజా సమస్యలు పరిష్కారాలను తదితర అంశాలను పరిశీలించి మహిళల సమస్యలకు ప్రాధాన్యత, ఇస్తూ పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటి దర్యాప్తు, పురోగతిపై ఆరా తీశారు. రౌడీ షీటర్లు, చెడు నడవడిక కలిగిన వ్యక్తులపై, పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. దొంగతనాలు మరియు ఇతర నేరాలను అరికట్టేందుకు రాత్రి గస్తీ విధులను మరింత పటిష్టంగా నిర్వహించాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఎన్.బి.డబ్ల్యు ను త్వరగా అమలుపరచాలన్నారు. సమస్యాత్మక గ్రామాల పై దృష్టిసారించి గ్రామస్తులతో మమేకమై ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు, గ్రామ సందర్శన, దత్తత కానిస్టేబుల్, మహిళా పోలీసుల సమన్వయంతో కట్టడి చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ఎం.వి చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి ట్రాఫిక్ నిబంధనలపై, రోడ్డు ప్రమాదం నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు నిరంతరం నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని, పలు అంశాల పై జిల్లా ఎస్పీవిద్యాసాగర్ నాయుడు . రాయచోటి రూరల్ సీఐ వరప్రసాద్, చిన్నమండెం ఎస్ఐ సుధాకర్ కు పలు సూచనలు చేశారు.

## బుక్కరాయసముద్రం మండలం సిద్దరాంపురం గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ శ్రామికులకు బీమా బాండ్ల పంపిణీ




శింగనమల (కదిలించే వార్త) మే 16:ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు,జిల్లా టీడీపీ సీనియర్ నేత పసుపుల శ్రీరామ్ రెడ్డి గారు ఈరోజు బుక్కరాయసముద్రం మండలంలోని సిద్ధరాంపురం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ శ్రామికులకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద రూ.2 లక్షలు మరియు రూ.4 లక్షల విలువగల బీమా బాండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు శ్రీమతి దాసరి సునీత శ్రీ సల్మాన్ రాజు సుజాత పాల్గొన్నారు. శ్రామికులకు బీమా బాండ్లను ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ సహకారంతో, ఎమ్మెల్యే బండారు శ్రావణి చొరవ ఫలితంగా ఈ బీమా పథకాలు అమలయ్యాయని తెలిపారు. ఉపాధి హామీ శ్రామికులు ఎదుర్కొనవలసిన ఆపదల సమయంలో వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ బీమాల కోసం అవసరమైన ఖర్చును భరిస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నారాయణస్వామి, నాయకులు బుల్లి నారాయణస్వామి, ఓబుళపతి, ఉపాధి హామీ సిబ్బంది మరియు అనేక మంది శ్రామికులు పాల్గొన్నారు.



# జకీవుల్లా కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి లోకేష్

### కుటుంబానికి అండగా ఉంటానని భరోసా



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) మే 16: ఇటీవల మరణించిన అనంతపురం టీడీపీ మైనార్టీ నాయకులు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేఎమ్ జకీవుల్లా కుటుంబ సభ్యులను విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. అనంతపురంలోని వారి నివాసంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి మంత్రి రామ్మోహన్ నాయుడు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జకీవుల్లా చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం జకీవుల్లా తండ్రి గారైన మాజీ ఎంపీ కేవమ్ సైఫుల్లా, జకీవుల్లా కుమారుడు కేఎమ్ అర్షదుల్లా, దివంగత జకీవుల్లా సోదరుడి కుమారుడు కేఎమ్ అర్ఫతుల్లాతో పాటు ఇతర కుటుంబసభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబసభ్యులను ఓదార్చారు. జకీవుల్లా పార్టీకి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. సైఫుల్లా కుటుంబానికి పార్టీకి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జకీవుల్లా మృతిపట్ల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# శనివారం యధావిధిగా నగరంలో తిరంగా ర్యాలీ

### మంత్రి నారా లోకేష్ హాజరు కావడం లేదన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

### కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని ఎమ్మెల్యే ప్రకటన



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) మే 16: ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు శనివారం నగరంలో తిరంగా ర్యాలీ యధావిధిగా నిర్వహిస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొనాల్సి ఉంది. అయితే ఆయనకు ప్రధాని అపాయింట్మెంట్ ఖరారు కావడంతో తన పర్యటనను ముగించుకుని ఢిల్లీకి వెళ్లారు. ఈ నేపథ్యంలో తిరంగా ర్యాలీతో పాటు జేఎన్టీయూ స్నాతకోత్సవానికి హాజరు కాలేదని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. అయితే శనివారం ఉదయం 7.30నిమిషాలకు యధావిధిగా ర్యాలీ ఉంటుందన్నారు. నగరంలోని ఆర్ట్స్ కాలేజ్ నుండి టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు జరగనుందన్నారు. దేశ సమైక్యతను అలాగే ఆర్మీకి మన మద్దతు తెలిపే విధంగా ఈ ర్యాలీలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా మన దేశ బలాన్ని చాటి చెప్పిన సైనికులకు మనం అండగా ఉండే విధంగా తిరంగా ర్యాలీ నిర్వహించనున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ కి సాదర వీడ్కోలు



అనంతపురం,(కదిలించే వార్త) మే 16: అనంతపురం జిల్లా పర్యటనలో పాల్గొని శుక్రవారం నగరంలోని జేఎన్టీయూ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ నుంచి హెలిక్యాప్టర్ లో బయలుదేరి వెళ్లిన రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కు రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత, ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.జిల్లా ఎస్పీజగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, టిటిడి బోర్డు సభ్యులు మరియు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, తదితర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ అభిమానులు మంత్రికి సాదర వీడ్కోలు పలికారు.

# అనంతపురం ప్రాంతానికి మరిన్ని రైలు సర్వీసులు అందుబాటులోకి తీసుకురావాలి

### కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమన్నని కోరిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ



అనంతపురం (కదిలించే వార్త) మే 16: కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమన్న, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ శుక్రవారం అనంతపురం రైల్వే స్టేషన్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు.ఈ సందర్భంగా ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రైల్వే మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రయాణికుల సౌకర్యాల అభివృద్ధి వంటి అంశాలపై మంత్రి తో వివరంగా చర్చించారు. అనంతపురం ప్రాంతానికి మరిన్ని రైలు సర్వీసులు అందుబాటులోకి రావడం, రైల్వే మౌలిక సదుపాయాల ఆధునికీకరణ వంటి అంశాల్లో కార్యాచరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే అభివృద్ధిపై జరిగిన లోతైన చర్చలో, అనంతపురం %-% బెంగళూరు రైల్వే సర్వీసుకు భారత రైల్వే శాఖ ఆమోదం లభించడంలో ముఖ్యపాత్ర పోషించిన కేంద్ర రైల్వే సహాయ మంత్రి వి.సోమన్న గారికి అనంతపురం ప్రజల తరపున ఎంపీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా, ఢిల్లీకి వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్‌కు అనంతపురంలో హాల్ట్ కల్పించాలని, అలాగే ధర్మవరం – మచిలీపట్నం రైలుకు రాయచెరువు స్టేషన్లో నిలుపుదల కల్పించాలని మంత్రిని ఎంపీ కోరారు. కేంద్ర మంత్రి దీనిపై సానుకూలంగా స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ డిఆర్ఎం, రైల్వే కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అనంత నగరంలో మంత్రి నారా లోకేష్ కు జన నీరాజనం

### ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో కనివినీ ఎరుగని రీతిలో స్వాగతం

### తపోవనం సర్కిల్లో భారీ గజ మాలలు వేసి అభిమానం చాటుకున్న దగ్గుపాటి

### మంత్రి లోకేష్ వెంట పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం అర్బన్, (కదిలించే వార్త) మే 16: ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి అనంతపురం నగరానికి వచ్చిన నారా లోకేష్ ఘన స్వాగతం లభించింది. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో కనివినీ ఎరుగని రీతిలో మంత్రి లోకేష్ కు ఘన స్వాగతం పలికారు. గుత్తి పర్యటన ముగించుకుని నగరానికి చేరుకున్న లోకేష్ కు తపోవనం సర్కిల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి రెండు భారీ గజమాలలు వేసి అభిమానం చాటుకున్నారు. ఎమ్మెల్యే వెంట వేలాది మంది కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి లోకేష్ కు స్వాగతం పలికారు. ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలుకరిస్తూ మంత్రి లోకేష్ ముందుకు సాగారు. తపోవనం సర్కిల్ జన సంద్రాన్ని తలపించింది. అనంతరం శ్రీనగర్ కాలనీలోని జీఎంఆర్ కాంపౌండ్ లో జరిగిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు. నూతన వధూవరులు శ్రీ చరిత, రాహుల్ ఆదిత్యలను ఆశీర్వదించారు. ఆ తర్వాత ఇటీవల మరణించిన అనంతపురం టీడీపీ మైనార్టీ నాయకులు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేఎమ్ జకీవుల్లా కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అనంతపురంలోని వారి నివాసానికి వెళ్లిన మంత్రి ముందుగా జకీవుల్లా చిత్రపటం వద్ద పూలు ఉంచి నివాళులు అర్పించారు. జాకీవుల్లా తండ్రి మాజీ ఎంపీ కేఎమ్ సైఫుల్లా ఇతర కుటుంబసభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబసభ్యులను ఓదార్చారు. జకీవుల్లా పార్టీకి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. సైఫుల్లా కుటుంబానికి పార్టీకి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అక్కడి నుంచి మంత్రి నారా లోకేష్ తిరుగుపయనమయ్యారు. అనంతపురం నగరంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్న అన్ని కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలో అభివృద్ధి, రాజకీయ అంశాల గురించి మంత్రి లోకేష్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో చర్చించారు.

# పెనుకొండ లో తిరంగా యాత్ర ను చేపట్టిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ





పెనుగొండ (కదిలించే వార్త) మే 16: భారత దేశం పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరలపై విజయవంతంగా నిర్వహించిన "ఆపరేషన్ సింధూర్" ను పురస్కరించుకొని పెనుకొండ నియోజకవర్గ కూటమి పార్టీల నేతృత్వంలో పెనుకొండ లో తిరంగా యాత్ర" ను చేపట్టిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు సవితమ్మ ఈ యాత్రలో భాగంగా పెనుకొండ ఎన్టీఆర్ సర్కిల్ నుండి దర్గా సర్కిల్ నుండి తెలుగు తల్లి సర్కిల్ వరకు ర్యాలీ గా వచ్చి అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించిన మంత్రి సవితమ్మ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు జాతీయ జెండాలు పట్టుకొని,నినాదలతో పాదయాత్రగా వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ఈ తిరంగ యాత్ర చేపట్టడానికి గల ముఖ్య ఉద్దేశ్యం ఆపరేషన్ సింధూర్ ని విజయవంతం చేసిన భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ,ప్రాణ త్యాగం చేసిన వీర జవాన్లకి శ్రద్ధాంజలి అర్పించి, దేశ భక్తిని ప్రోత్సహించటమే అని మంత్రి సవితమ్మ తెలిపారు. అదేవిధంగా ఈ యాత్ర చేపట్టడం ద్వారా భారత సైనికుల సాహసన్ని, ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం దృఢతను ప్రజలకు తెలియజేస్తుందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయంతో దేశ భద్రతపై మన నమ్మకం మరింత బలపడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప గారు నియోజకవర్గ ముఖ్య కూటమి పార్టీల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీ ఆయుధాలతో అజేయ శక్తి!



ఆధునిక యుద్ధాల తీరుతెన్నులు మారిపోతున్నాయి. నేడు ఎదురుదాడికీ, ఆత్మరక్షణకూ డ్రోన్లు, క్షిపణి నిరోధక వ్యవస్థలు అత్యంత కీలకమవుతున్నాయి. పూర్తిగా విదేశీ ఆయుధాలపైనే ఆధారపడటం ఏ దేశానికైనా ఆత్మహత్యా సదృశమవుతుంది. ఆయుధోత్పత్తిలో స్వావలంబన సాధించే దేశమే శత్రువు పీచమణచగలుగుతుంది. అందుకే, భారత్ సొంత గడ్డపై ఆయుధాల తయారీకి పెద్దపీట వేస్తోంది. ఆధునిక యుద్ధాల తీరుతెన్నులు మారిపోతున్నాయి. నేడు ఎదురుదాడికీ, ఆత్మరక్షణకూ డ్రోన్లు, క్షిపణి నిరోధక వ్యవస్థలు అత్యంత కీలకమవుతున్నాయి. పూర్తిగా విదేశీ ఆయుధాలపైనే ఆధారపడటం ఏ దేశానికైనా ఆత్మహత్యా సదృశమవుతుంది. ఆయుధోత్పత్తిలో స్వావలంబన సాధించే దేశమే శత్రువు పీచమణచగలుగుతుంది. అందుకే, భారత్ సొంత గడ్డపై ఆయుధాల తయారీకి పెద్దపీట వేస్తోంది. ఆయుధోత్పత్తిలో స్వయంసమృద్ధి సాధించిన చైనా- తన ఆప్తమిత్రురాలైన పాకిస్థాన్‌కు దండిగా విమానాలు, క్షిపణులు వంటి వాటిని సరఫరా చేస్తోంది. వాటిని స్వశక్తితో ఎదుర్కోవడం ఇండియాకు అనివార్యమవుతోంది. నేడు ప్రపంచంలో రక్షణపై అత్యధికంగా వ్యయం చేస్తున్నది అమెరికా, చైనా, రష్యాలే. ఆ తరవాతి స్థానంలో భారత్ నిలుస్తున్నా, అవసరమైన ఆయుధాల్లో 40శాతాన్ని విదేశాల నుంచే దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది! 2020-24 మధ్య దేశీయ ఆయుధ దిగుమతుల్లో 36శాతం రష్యా నుంచి, 33శాతం ఫ్రాన్స్, 18శాతం ఇజ్రాయెల్, మరో 13శాతం ఇతర దేశాల నుంచి వచ్చాయి. దేశ రక్షణ బడ్జెట్ ఏటికేడు పెరుగుతున్నా- అందులో అధిక భాగం జీతభత్యాలు, పింఛన్ల చెల్లింపులకే సరిపోతోంది. నిర్వహణ వ్యయం ఉండనే ఉంది. చివరికి ఆయుధ ఉత్పత్తి, కొనుగోళ్లకు మిగిలేది స్వల్పమే. 2013-14లో రూ.2.53లక్షల కోట్లుగా ఉన్న రక్షణ బడ్జెట్ 2025-26లో రూ.6.8లక్షల కోట్లకు పెరిగినా, ఈ ఏడాది ఆయుధాల సేకరణకు కేటాయించింది రూ.1.7లక్షల కోట్లే!

### హైటెక్ సమరాంగణంలో...

దేశంలో మొదటి నుంచీ 16 ప్రభుత్వ రంగ రక్షణ సంస్థలు ఆయుధోత్పత్తి చేపడుతున్నాయి. ఇప్పుడు వీటికి తోడు 430 లైసెన్సుడు కంపెనీలు, 16వేల ఎంఎస్ఎంఈలు ఆయుధాలతో పాటు విడిభాగాలనూ తయారు చేస్తున్నాయి. 2023-24 చివరి నాటికి దేశీయ రక్షణోత్పత్తి విలువ రూ.1.27లక్షల కోట్లకు చేరింది. ఈ ఏడాది పాకిస్థాన్‌తో ఘర్షణ మొదలయ్యేనాటికే అది రూ.90వేల కోట్లకు చేరుకుంది. ఇవి కాకుండా 2024-25లో రూ.2.09లక్షల కోట్ల విలువైన 193 రక్షణ కాంట్రాక్టులను ఇచ్చారు. వీటిలో 92శాతం కాంట్రాక్టులను ప్రభుత్వ రంగ షిప్‌యార్డులకు, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌కూ అప్పగించారు. మరోవైపు, రక్షణ సాధనాల సేకరణ బోర్డు రూ.4.25లక్షల కోట్ల విలువైన కొనుగోళ్లకు ఆమోదం తెలిపింది. వాటిలో 90శాతం స్వదేశంలోనే జరుగుతాయి. కొత్త రక్షణ ప్రాజెక్టుల్లో అత్యధికం ఉత్తర్‌ప్రదేశ్, తమిళనాడు కారిడార్లకు కేటాయించారు. గుజరాత్‌లోని వడోదరలో టాటా గ్రూపు రక్షణ పరిశ్రమలను ఏర్పాటుచేసింది. కానీ, దేశీయ అవసరాల్లో ఇదంతా సముద్రంలో నీటి బొట్టంత! ఆధునిక యుద్ధాలు హైటెక్ ఆయుధాలతో జరుగుతాయి. భారత సాయుధ దళాలు వాడుతున్న ఆయుధాల్లో పాతవి తొలగించి, అత్యాధునికమైన వాటిని సమకూర్చడం తప్పనిసరి. వీటికోసం విదేశాలపై ఆధారపడకుండా పరిశోధన-అభివృద్ధికి, ఆయుధ తయారీ కర్మాగారాల స్థాపనకు పెద్దయెత్తున నిధులు వెచ్చించాలి. తద్వారా భారత సాయుధ బలగాలను అసమాన, అజేయ, ఆధునిక పోరాటశక్తిగా తీర్చిదిద్దాలి. గడచిన అయిదేళ్లలో అంతర్జాతీయ పోరాట రీతుల్లో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. మన త్రివిధ బలగాలు వాడుతున్న ఆయుధాల్లో చాలాభాగం పాతబడిపోయాయి. సైనికులు, ఇతరత్రా రవాణాకు మనం ఇప్పటికీ పాత సోవియట్ విమానాలనే వాడుతున్నాం. ఆధునిక యుద్ధాల్లో అవి సమర్థంగా పనిచేస్తాయన్న భరోసా లేదు. వాళ వందల కోట్ల డాలర్ల విలువైన ఫైటర్, బాంబర్ విమానాలకన్నా చవక డ్రోన్ల వినియోగమే ఎక్కువగా ఉంటోంది. యుద్ధంలో డ్రోన్లను కోల్పోయినా వెంటనే పెద్ద సంఖ్యలో వాటిని తయారుచేసి మోహరించవచ్చు. యుద్ధ విమానాలను అంత త్వరగా, అంత చవకగా మార్చేయడం కుదరదు. శత్రువుపై డ్రోన్లను ప్రయోగిస్తే సరిపోదు, వైరిపక్షం ప్రయోగించే డ్రోన్లు, క్షిపణులను మన భూభాగం వరకు రాకుండా మధ్యలోనే అడ్డుకుని పేల్చేయాలి. దానికి శక్తిమంతమైన నిరోధక వ్యవస్థలు అవసరం. మన డ్రోన్-క్షిపణి నిరోధ వ్యవస్థ ఇటీవల పాక్ దాడిని సమర్థంగా ఎదుర్కోగలిగింది. ఈ క్రమంలోనే డ్రోన్ల సమూహాన్ని నిర్వీర్యం చేసే సరికొత్త మైక్రో రాకెట్ వ్యవస్థ 'భార్గవాస్త్ర'ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. యుద్ధంలో ఖర్చయిపోయే ఆయుధాల స్థానంలో ఎప్పటికప్పుడు కొత్తవాటిని సమకూర్చుకోవాలి. ఇందుకు ఆయుధ నిల్వలను సిద్ధంగా ఉంచుకోవడంతో పాటు సరఫరా గొలుసులను పకడ్బందీగా ఏర్పాటు చేసుకోవాలి. దేశీయంగా తయారయ్యే ఆయుధాలనైతే పుష్కలంగా నిల్వ చేసుకోవచ్చు. గతంలో విదేశాల నుంచి దిగుమతి చేసుకునే 2500 ఆయుధాలూ పరికరాలను ఇప్పుడు సొంతంగానే తయారు చేసుకోగలుగుతున్నాం. మరో 310 రక్షణ ఉపకరణాల స్వదేశీకరణ ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ప్రభుత్వం మొత్తం 36వేల ఆయుధ పరికరాలు, విడిభాగాలను దేశీయంగా ఉత్పత్తి చేయడానికి ప్రైవేటు పరిశ్రమలను ఆహ్వానించింది. ఆయుధోత్పత్తిలో 2032కల్లా స్వయంసమృద్ధం కావాలని భారత్ లక్షిస్తోంది. అది నెరవేరితే దేశ జీడీపీ పెరగడమే కాకుండా దండిగా ఉపాధి అవకాశాలూ అందివస్తాయి. కానీ, దేశార్థికంలో రక్షణ పరిశ్రమల వాటా ఇప్పటికీ తక్కువగానే ఉంటోంది.

### నాణ్యతకు పెద్దపీట



భారత్ ఆయుధ ఉత్పత్తిలో అగ్రశక్తిగా నిలవాలంటే- ఆర్అండ్‌డీకి పెద్దయెత్తున నిధులు వెచ్చించి, భారీ సైనిక-పారిశ్రామిక పునాదిని నిర్మించుకోవాలి. రక్షణ రంగంలో చైనా తమకు పోటీ ఇస్తోందని అమెరికాయే ఆందోళన చెందుతోంది. ఈ సమయంలో, భారత్ ఏమాత్రం జాగు చేయకుండా స్వావలంబనకు నడుంకట్టాలి. భారీ పరిశ్రమలతో పాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమలనూ ఈ క్రతువులో భాగస్వాములను చేయాలి. కొన్ని రకాల ఆయుధాల తయారీలో 74శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను కేంద్రం ఆమోదిస్తోంది. భారత్‌లో కార్మిక, ఇతర వ్యయాలు బాగా తక్కువ కాబట్టి ఎస్-500 క్షిపణి ఛేదక వ్యవస్థలను స్థానికంగానే తయారు చేయడానికి రష్యా సిద్ధంగా ఉంది. సరైన ప్రమాణాల పాటింపుతో భారతీయ ఆయుధాలు నాణ్యతలో సాటిలేనివని నిరూపించాలి. దేశీయ పారిశ్రామికోత్పత్తి ఆశించిన స్థాయిలో పుంజుకోకపోయినా, ఆ లోటును రక్షణ పరిశ్రమల ద్వారా పూరించాలి.

# అవును.. నాతో మాట్లాడాకే వీడ్కోలు పలికాడు..!



ఇంగ్లండ్ సిరీస్‌కు ముందే విరాట్ కోహ్లీ టెస్టులకు వీడ్కోలు పలకడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. 10 వేల పరుగుల మైలురాయికి చేరువలో ఉన్న విరాట్.. హఠాత్తుగా రిటైర్మెంట్ ప్రకటిస్తాడని ఎవరూ ఊహించి ఉండరు. కానీ, భారత జట్టు మాజీ కోచ్ రవిశాస్త్రి కి మాత్రం ఈ విషయం ముందే తెలుసట. ఇదే అంశంపై శాస్త్రిని ప్రశ్నిస్తే.. అవును నాకు ముందే తెలుసు. నాతో మాట్లాడిన తర్వాతే కోహ్లీ సుదీర్ఘ ఫార్మాట్ నుంచి వైదొలిగాడు అని వెల్లడించాడు. టీమిండియా కోచ్‌గా చెరగని ముద్ర వేసిన రవిశాస్త్రికి కోహ్లీతో మంచి అనుబంధం ఉంది. శాస్త్రి హయాంలోనే విరాట్ కెప్టెన్‌గా జట్టును నంబర్ 1గా నిలిపాడు. కోచ్, సారథిగా కంటే.. స్నేహితుల్లా పలు విషయాలు చర్చించుకునేవాళ్లు ఇద్దరూ. కాబట్టే విరాట్ టెస్టులకు అల్విదా పలకడానికి ముందు రవిశాస్త్రితో మాట్లాడాడు. 'అవును.. రిటైర్మెంట్ ప్రకటను వారం రోజుల ముందు కోహ్లీ నాతో మాట్లాడాడు. సుదీర్ఘ ఫార్మాట్‌కు తాను చేయగలిగినంతా చేశానని.. ఇకపై వీడ్కోలు చెప్పడమే మిగిలిందని అన్నాడు' అని శాస్త్రి గుర్తు చేసుకున్నాడు. 'ఇష్టమైన టెస్టులకు గుడ్ బై చెబుతున్నందుకు ఏమైనా బాధగా ఉందా?' అని నేను కోహ్లీని అడిగాను. అందుకు అతడు అదేమీ లేదని చెప్పాడు. అయినా సరే నేను ఒకటి రెండు ప్రశ్నలు వేశాను. అందుకు అతడు.. తాను స్పష్టంగా ఉన్నానని.. తన మనసులో ఎలాంటి సందేహాలు లేవని బదులిచ్చాడు. సో.. అప్పుడే నాకు అతడి వీడ్కోలుకు సరైన సమయం వచ్చిందని అనిపించింది. మామూలుగా ఏ క్రికెటర్ అయినా బ్యాటింగ్ చేశామా తమ పని అయిపోయిందిలే అనుకుంటారు. కానీ కోహ్లీ అలాకాదు. మైదానంలో చిరుతలా కదులుతాడు. అన్ని వికెట్లు తానే తీయాలని.. అన్ని క్యాచ్‌లు తానే పట్టాలని ఆరాటపరుతాడు. ప్రత్యర్థుల కవ్వింపులకు అంతే స్థాయిలో బదులిస్తూ.. ఫ్యాన్స్‌ను అలరిస్తాడు. అందుకే.. అతడి ఆట చూసేందుకు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా ప్రజలు స్టేడియాల్లో వాలిపోయేవారు. అంతటి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న కోహ్లీ.. మరో రెండు మూడేళ్లు టెస్టులు ఆడుతాడని అనుకున్నా. కానీ, వీడ్కోలుతో నన్ను ఎంతో ఆశ్చర్యపరిచాడు' అని మాజీ కోచ్ చెప్పుకొచ్చాడు.

### తిరుగులేని శక్తిగా..

భారత టెస్టు క్రికెట్‌లో విజయవంతమైన కెప్టెన్‌గా కోహ్లీ రికార్డు నెలకొల్పాడు. అతడి సారథ్యంలో తిరుగులేని శక్తిగా ఆవిర్భవించిన టీమిండియా.. డబ్ల్యూటీసీ 2023) ఫైనల్‌కు దూసుకెళ్లింది. విరాట్ 68 టెస్టులకు సారథ్యం వహించగా.. 40 మ్యాచుల్లో భారత్ జయకేతనం ఎగురవేసింది. అయితే.. నిరుడు న్యూజిలాండ్‌పై, ఈ ఏడాది ఆరంభంలో ఆస్ట్రేలియా పర్యటనలో కోహ్లీ విఫలమయ్యాడు.

# ప్లే ఆఫ్స్‌కు విల్ జాక్స్, రికెల్టన్ దూరం..

# మాజీ ఎస్ఆర్‌హెచ్ ప్లేయర్‌తో ముంబై చర్చలు





ఐపీఎల్-2025 ప్లేఆఫ్స్‌కు ముంబై ఇండియన్స్ ప్లేయర్లు విల్ జాక్స్(ఇంగ్లాండ్),ర్యాన్ రికెల్టన్(సౌతాఫ్రికా) దూరం కానున్నారు. వాయిదా కారణంగా స్వదేశానికి వెళ్లిన వీరు ఇండియాకు తిరిగివచ్చారు. చివరి రెండు గ్రూపు స్టేజ్ మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటారు. అయితే, జాతీయ బాధ్యతల కారణంగా వీరు నాకౌట్ రౌండ్‌కు అందుబాటులో ఉండటం లేదు. ఈ నేపథ్యంలో ముంబై వీరి స్థానాలను భర్తీ చేసే పనిలో పడింది.

### ఐపీఎల్‌కు వెళ్లొద్దు.. విదేశీ ప్లేయర్లకు జాన్సన్ సలహా!

ఇంగ్లాండ్‌కు చెందిన బెయిర్ స్టో, రిచర్డ్ గ్లీసన్‌తో ఫ్రాంచైజీ చర్చలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. గతేడాది జూన్ నుంచి బెయిర్ స్టో ఇంగ్లాండ్ తరపున ఏ ఫార్మాట్‌లోనూ ఆడటం లేదు. ఐపీఎల్ మెగా వేలంలోనూ అన్‌సోల్డ్‌గా మిగిలిపోయాడు. గతంలో బెయిర్ స్టో పంజాబ్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడిన విషయం తెలిసిందే. మరోవైపు, గ్లీసన్ గతేడాది చెన్నయ్ సూపర్ కింగ్స్ తరపున ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఈ సీజన్‌లో రికెల్టన్ ముంబై విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 12 మ్యాచ్‌ల్లో 336 రన్స్ చేశాడు. అతని సేవలను కోల్పోవడం ముంబైకి లోటే.

### ఐపీఎల్ పునఃప్రారంభానికి వరుణుడి ముప్పు

వరుస విజయాలతో దూకుడు మీద ఉన్న ముంబైకి గత మ్యాచ్‌లో గుజరాత్ బ్రేక్ వేసింది. ఆ ఓటమితో ముంబై ప్లే ఆఫ్స్ ఆశలు సంక్లిష్టమయ్యాయి. ప్రస్తుతం 14 పాయింట్లతో 4వ స్థానంలో ఉన్నా.. మిగతా రెండు మ్యాచ్‌ల్లో కచ్చితంగా గెలవాల్సిన పరిస్థితి నెలకొంది. తదుపరి మ్యాచ్‌లో ఈ నెల 21న ఢిల్లీతో తలపడనుంది.

# కోహ్లీ, రోహిత్ కెప్టెన్సీలో టెస్ట్ అరంగేట్రం చేసిన ఆటగాళ్లు ఎవరంటే?






భారత క్రికెట్ జట్టు స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఒకరి తర్వాత ఒకరు టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యారు. ఇద్దరూ భారత జట్టులో అత్యుత్తమ కెప్టెన్లుగా కూడా ఉన్నారు. ఈ విషయంలో ఈ ఇద్దరు ఆటగాళ్లు టెస్ట్ క్రికెట్‌లో ఎంతమందికి అరంగేట్రం చేసే అవకాశం ఇచ్చారో ఇప్పుడు తెలుసుకుందాం. భారత క్రికెట్‌ను మరో స్థాయికి తీసుకెళ్లడంలో విరాట్ కోహ్లీ టెస్ట్ కెప్టెన్సీ ప్రధానంగా నిలిచింది. విరాట్ కోహ్లీ చాలా మంది ఫాస్ట్ బౌలర్లకు అరంగేట్రం చేసే అవకాశాన్ని కల్పించాడు. 2014 నుంచి 2022 వరకు టెస్ట్ క్రికెట్‌లో విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా ఉన్నాడు. విరాట్ కోహ్లీ కెప్టెన్సీలో 13 మంది ఆటగాళ్లు టెస్ట్ అరంగేట్రం చేశారు. ఇందులో పృథ్వీ షా, మయాంక్ అగర్వాల్, జయంత్ యాదవ్, నమన్ ఓజా,హనుమ విహారి, రిషబ్ పంత్, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, స్పిన్నర్లు కరణ్ శర్మ, కరుణ్ నాయర్, ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్, ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా, స్పిన్నర్ షాబాజ్ అహ్మద్ ఉన్నారు. జస్‌ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్ వంటి ఆటగాళ్లు ఉన్నత స్థాయికి ఎదిగారు. రోహిత్ శర్మ 2022 నుంచి 2024 వరకు కెప్టెన్‌గా ఉన్నాడు. 2 సంవత్సరాలు కెప్టెన్‌గా ఉన్నప్పటికీ రోహిత్ శర్మ 11 మంది ఆటగాళ్లకు అవకాశాలు ఇచ్చాడు. ఇందులో ఆకాశ్ దీప్, వికెట్ కీపర్ కేఎస్ భరత్, ఇషాన్ కిషన్, ఓపెనర్ యశస్వి జైస్వాల్, వికెట్ కీపర్ సర్ఫరాజ్ ఖాన్, ముఖేష్ కుమార్, దేవదత్ పడిక్కల్, రజత్ పాటిదార్, ప్రసిద్ధ్ కృష్ణ, సూర్యకుమార్ యాదవ్ వంటి ఆటగాళ్లకు రోహిత్ శర్మ అవకాశం కల్పించాడు. సౌరవ్ గంగూలి కెప్టెన్‌గా ఉన్నప్పుడు 19 మంది ఆటగాళ్లను, ద్రవిడ్ కెప్టెన్‌గా ఉన్నప్పుడు 11 మంది ఆటగాళ్లను , ధోని కెప్టెన్‌గా ఉన్నప్పుడు గరిష్టంగా 25 మంది ఆటగాళ్లను, రహానే కెప్టెన్‌గా ఉన్నప్పుడు ఏడుగురు ఆటగాళ్లను, బుమ్రా కెప్టెన్‌గా ఉన్నప్పుడు ఇద్దరు ఆటగాళ్లను, సచిన్ టెండూల్కర్ కెప్టెన్‌గా ఉన్నప్పుడు నలుగురు ఆటగాళ్లను పరిచయం చేయడం గమనార్హం.

# మైదానంలో మాత్రమే!

**అర్షద్ నదీమ్‌తో స్నేహంపై నీరజ్ చోప్రా వివరణ**

**భవిష్యత్‌లో ఎలా ఉండబోతుందో చెప్పలేనన్న భారత స్టార్**

**నేడు దోహా డైమండ్ లీగ్ బరిలో నీరజ్**



దోహా: భారత స్టార్ జావెలిన్ త్రోయర్, రెండు వరుస ఒలింపిక్ పతకాల విజేత నీరజ్ చోప్రా తన పాక్ ప్రత్యర్థి అర్షద్ నదీమ్‌తో గల అనుబంధంపై స్పష్టత ఇచ్చాడు. దోహా డైమండ్ లీగ్‌లో పాల్గొనేందుకు వచ్చిన అతను పతకంపై గురి పెట్టాడు. విమర్శలపై సమాధానమిచ్చాడు. భారత్, పాక్‌ల మధ్య యుద్ధవాతావరణాన్ని సృష్టించిన ఉద్రిక్త పరిస్థితుల మధ్య పాకిస్తాన్‌కు చెందిన జావెలిన్ త్రోయర్, పారిస్ ఒలింపిక్ చాంపియన్ అర్షద్ నదీమ్‌కు భారత్‌లో జరిగే ఈవెంట్ కోసం ఆహ్వానం పలకడంపై నీరజ్ చోప్రా సహా అతని కుటుంబసభ్యులపై కూడా తీవ్రస్థాయిలో దుమ్మెత్తిపోశారు. వీటిని తాళలేక చోప్రా వివరణ కూడా ఇవ్వాల్సి వచ్చింది. మొత్తానికి బెంగళూరులో వచ్చే వారం నిర్వహించతలపెట్టిన 'ఎన్‌సీ క్లాసిక్' ఈవెంట్ నిరవధిక వాయిదా పడింది. అయితే తమ ఇద్దరి బంధంపై తాజాగా నీరజ్ స్పష్టత ఇచ్చాడు. 'ముందుగా మీకో విషయం స్పష్టం చేయదల్చుకుంటున్నా... అర్షద్‌తో నాకున్నది పోటీల సందర్భంగా ఉండే స్నేహమే! అంతేతప్ప బలమైన అనుబంధం, ప్రాణ స్నేహితులం ఏమాత్రం కాదు. అయితే ఇప్పుడు నెలకొన్న పరిస్థితులతో కనీసం ముందరిలా ఉంటామో లేదో కూడా తెలీదు. ఒకవేళ అతను సంస్కారం చూపితే నేను చూపుతా. అంతకుమించి ఇంకేమీ ఉండదు. మైదానంలో అథ్లెట్లుగా మాట్లాడుకుంటాం. అథ్లెట్ మిత్రులుగానే మెలుగుతాం. అంతే!' అని



అన్నాడు.

మొదట్లో కష్టమనిపించినా...

ప్రస్తుత కోచ్, లెజెండ్ జాన్ జెలెజ్నితో మొదట్లో శిక్షణ చాలా కష్టమనిపించిందని, కఠినంగా ఉండేదని అయితే ఇప్పుడా సమస్య లేదని నీరజ్ వివరించాడు. 'నా పాత కోచ్ క్లాస్ బార్టొనీట్జ్ శైలి వేరు. ప్రస్తుత కోచ్ జెలెజ్నీ శైలి పూర్తి భిన్నం. అతనితో కలిసి పని (శిక్షణ) చేయడానికి ఇబ్బంది పడ్డాను. చాలా విభిన్నమైన శిక్షణ శైలి అతనిది. తర్వాతర్వాత అలవాటు పడ్డాక అంతా సర్దుకుంది. జెలెజ్నీ కోచింగ్‌లో ఎంతటి నిష్ణాతుడో అందరికీ తెలుసు. నా టెక్నిక్, రనప్ ఇపుడంతా మెరుగైంది. అలాగని పాత కోచ్ క్లాస్ తక్కువేమీ కాదు. నాలుగైదేళ్లు అతని శిక్షణలోనే రాటుదేలాను' చోప్రా అన్నాడు.

టైటిల్ లక్ష్యంతో చోప్రా...

దోహా డైమండ్ లీగ్ మాజీ చాంపియన్ నీరజ్ చోప్రా మరోసారి టైటిల్ సాధించాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతున్నాడు. ఈ స్టార్ జావెలిన్ త్రోయర్ ఫామ్‌లో ఉన్నాడు. నిలకడగా రాణిస్తున్నాడు. ఇలాంటి అనుకూలతలతో ఈ లీగ్‌లో స్వర్ణం చేజిక్కించుకోవడం అతనికి ఏమంత కష్టం కానేకాదు. శుక్రవారం జరిగే జావెలిన్ త్రో ఈవెంట్‌లో భారత స్టార్‌కు రెండు సార్లు ప్రపంచ చాంపియన్, పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత అండర్సన్ పీటర్స్ (గ్రెనెడా) నుంచి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశముంది. అతనితో పాటు జాకుబ్ వాద్లెచ్ (చెక్), జర్మనీకి చెందిన జులియన్ వెబెర్, మ్యాక్స్ డెహ్నింగ్, జూలియుస్ యెగో (కెన్యా), రొడెరిక్ గెన్కీ డీన్ (జపాన్)లు నీరజ్ చోప్రాకు పోటీ ఇవ్వనున్నారు. అంతర్జాతీయ పోటీల్లో తలపడే ప్రత్యర్థులందరూ ఈ డైమండ్ లీగ్ బరిలో ఉన్నారు. అయితే పాక్ చాంపియన్ జావెలిన్ త్రోయర్ అర్షద్ నదీమ్ మాత్రం గైర్హాజరయ్యాడు. లీగ్ కోసం ఎంతో కసరత్తు చేశానని పతకమే లక్ష్యంగా బరిలోకి దిగుతానని చోప్రా చెప్పాడు.

స్టీపుల్‌చేజ్‌లో గుల్‌వీర్, పారుల్

నీరజ్ జావెలిన్ త్రోలో పతకంపై గురిపెట్టగా, మిగతా భారత అథ్లెట్లు గుల్‌వీర్ సింగ్, పారుల్ చౌధరీ స్టీపుల్‌చేజ్‌లో సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. జాతీయ రికార్డు నెలకొల్పిన గుల్‌వీర్ పురుషుల 5000 మీటర్ల పోటీలో పోడియంలో నిలవాలని గంపెడాశలు పెట్టుకున్నాడు. మహిళల 3000 మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో పారుల్ చౌధరీ గట్టి పోటీ ఇచ్చేందుకు సై అంటోంది.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710